
## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు




నల్లగొండ

# వార్త




నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 11, జూన్ 2025 16 పేజీలు


## నిరుద్యోగులకు.. ఎదురు చూపులే

2లో..



- లబ్ధిదారులకు తప్పని నిరీక్షణలు
- యువ వికాసం ఆశలు అడియాసలేనా
- మంజూరి పత్రాల పంపిణీ వాయిదా

*భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త:*

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసంపథకం అమలులో తీవ్ర జాప్యమవుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రధానమైనవ్యవసాయరంగంతోపాటు, అనుబంధ రంగాలను, చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటుచేయించి యువతను స్వయం ఉపాధి మార్గంలోనడిపించే సదాశయంతో ప్రారంభించిన యువికాసం పథకాన్ని జూన్ 2న తెలంగాణ రాష్ట్రవిర్భావ వేడుకల్లో ప్రారంభించాలని హడావుడిచేశారు. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారుల నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించారు.మండల, మున్సిపల్ మున్సిపల్ స్థాయిలో ముఖాముఖి ఇంటర్వ్యూ నిర్వహించాల్సి ఉంది. రాజు యువ వికాస్ పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి గ్రౌండింగ్ చేయడానికి స్పష్టత లేకుండా పోయింది .ఫలితంగా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందిస్తామని ప్రకటించిఅధికారులు.. ప్రభుత్వ నిర్ణయంతో వాయిదా పడింది .తిరిగిఎప్పుడు మంజూరుపత్రాలుఅందిస్తారో ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు తీవ్రనిరాశకు గురవుతున్నారు.ఎస్సీ 3644,ఎస్టీ 1250,బీసీ కింద 4295,ఈబిసి కింద 1044,మైనార్టీ 269,క్రిస్టియన్ 80,మొత్తం మైనార్టీ కింద 349,మొత్తం 10582 యూనిట్లు ఉన్నట్లు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు.

## జల జీవన్ మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

కలెక్టర్లకు సూచనలు చేసిన డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ కార్యదర్శి

జిల్లాలో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందుతుందని తెలిపిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



16లో...



## ఉగ్రదాడి ప్రభుత్వ వైఫల్యమే

### సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 10, ప్రభాతవార్త :*

కాశ్మీర్ లోని పెహల్గాం ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యమేనని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు.హుజుర్ నగర్ పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పహేల్గామ ఉగ్రవాద దాడిని అడ్డుకోలేక పోవడం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యం కారణమని ఆయన తెలిపారు.

16లో...






16లో...

## గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

## గుట్టు రట్టు

ఆరుగురు నిందితుల అరెస్టు

22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

2లో..

- రూ. 65 లక్షలు విలువ చేసే నకిలీ పత్తి విత్తనాల స్వాధీనం
- ఆత్మకూరు, మోతె పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు
- ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను కొనుగోలు చేయాలి
- కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

*ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



# గుట్టు రట్టు

## రూ. 65 లక్షలు విలువ చేసే నకిలీ పత్తి విత్తనాల స్వాధీనం

## ఆరుగురు నిందితుల అరెస్టు

## 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

## ఆత్మకూరు, మోతె పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు

## ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను కొనుగోలు చేయాలి

## కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

*ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రైతులకు నకిలీ విత్తనాలు చేరకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుని నిఘా ఉంచి నకిలీ విత్తనాలు అమ్ముతున్న ఆరుగురు నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు జిల్లా ఎస్పి నరసింహ తెలిపారు.మోతే పోలీస్ స్టేషన్ కేసులో ఇద్దరు నిందితులని, ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి సుమారు 65 లక్షల విలువగల 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.రైతులు ఎక్కడ కూడా మోసపోవద్దు అనే ఉద్దేశ్యంతో కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా పోలీసు, వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల గురించి క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి అవి రైతులకు సరఫరా జరగకుండా పని చేస్తున్నాము అని అన్నారు. జిల్లాలో సుమారు 65 లక్షలు విలువచేసే 22 క్వింటాలనకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి పాతర్లపాడు బస్ స్టేజి వద్ద సిసిఎస్ పోలీసులు,ఆత్మకూరు పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం గా ఉన్న వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కు చెందిన ఎ2 తండా నగేష్ అనే నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు 120 ప్యాకెట్లు కలిగిన నకిలీ విత్తనాల గోనెసంచిని బండి పై పెట్టుకొని వెళుతుండగా అదుపులోకి తీసుకున్నారు.విచారించగా ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన ఎ3 నిందితుడు పంది రాముల వద్ద విత్తనాలు తెస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ విత్తనాలు రైతులను మోసం చేసి గడ్డి మందు తట్టుకునేదని, అధిక దిగుబడిని ఇచ్చేవి అని రైతులను మోసం చేస్తున్నట్లు గుర్తించి ఎ2 తండా నగేష్ ఒప్పుకోలు ప్రకారం ఎ3 నిందితుడు పంది రాములను అతని గ్రామంలో అదుపులోకి తీసుకొని అతని వద్ద 120 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు.ఎ3 నిందితునికి ఈ నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న ఎ4 బానోతు జయరాం కు స్వగ్రామం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా మైలవరం లో విత్తనాల దుకాణం షాప్ ఉంది.ఎ4 దుకాణం వద్దకు గుంటూరు టౌన్ బాలాజీనగర్ కు చెందిన ఎ5 నిందితుడు తరిగొప్పల శ్రీనివాసరావు రాగా ఇద్దరినీ అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. జయరాం షాపులో నిల్వచేసిన 37 బస్తాల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ బస్తాలో ఒక్కొక్క దానిలో 120 ప్యాకెట్లు నకిలీ విత్తనాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కేసులో స్వాధీనం చేసుకున్న విత్తనాలు సుమారు 63 లక్షలు రూపాయలు విలువచేసే ఈ విత్తనాలు జిల్లా మొత్తంలో అమ్మడానికి ప్రయత్నిస్తున్న వీరిని అదుపులోకి తీసుకుని విత్తనాలు రైతులకు చేరకుండా చేశామన్నారు.ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్ కేసులో బాపట్ల జిల్లా ఇంకోలు గ్రామానికి చెందిన ఎ1 మాగులూరి సాంబశివరావు, కర్నూలు జిల్లా పల్లిపాడుకు చెందిన గా ఎ6 చెవుల నరసింహులు పరారీలో ఉన్నారు. ఎ1 సాంబశివరావు ఎండి గా వ్యవహరిస్తు అరుణోదయ అనే విత్తన కంపెనీ నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ప్యాకెట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించామన్నారు.వీరి ఇరువురిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని రిమాండ్ కు పంపుతామన్నారు.నమ్మదగిన సమాచారంపై సిసిఎస్ పోలీసులు , మోతే పోలీసులు సంయుక్తంగా రావిపాడు గ్రామంలో ఎ1 వెలుగు శ్రీను ఇంట్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా అక్కడ అడ్వాన్స్ 333, అరుణోదయ అనే కంపెనీ పేర్లుగల 98 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్తనాలు గుర్తించి వాటిని సీజ్ చేశామన్నారు. మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితున్నే విచారించగా ఎ1 కు బంధువైన ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎ2 చర్లపల్లి శాతవాహన అనే నిందితుని తో కలిసి మోతే మండల పరిసర గ్రామాలలో, జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ఈ విత్తనాలు గడ్డి మందును తట్టుకునేవి అని అధిక దిగుబడిన ఇచ్చే మంచి రకం పత్తి విత్తనాలు అని నమ్మించి రైతులకు ఈ నకిలీ విత్తనాలు అమ్ముతున్నామని అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడి ఒప్పుకోలు ప్రకారం ఎ2 నిందితుడిని స్వగ్రామం లోఅరెస్టు చేసి 30 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరికి ఈ విత్తనాలు సరఫరా చేస్తున్న ఏ3 నిందితుడు తిరుమల్ కర్ణాటక రాష్ట్రం నలుగునూర్ కు చెందిన వ్యక్తిగా గుర్తించి,పట్టుకోవడానికి పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకేసులో రూ.2.లక్షల విలువ 58 కేజీల నకిలీ విత్తాలు సీజ్ చేశాము అన్నారు.నకిలీ విత్తనాలను గుర్తించాలని అప్రమత్తంగా ఉండాలని,విడి విత్తనాలతో అధిక ప్రమాదం అనేది గమనించాలన్నారు.ఎవరైనా మధ్యవర్తులు గ్రామాలలోకి వచ్చి విత్తనాలు అమ్ముతున్నామంటే నమ్మి వారి దగ్గర విత్తనాలు కొనుగోలు చేయవద్దు అన్నారు.నమ్మకమైన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయడం మంచిదని,నమ్మకమైన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని అవసరమైతే స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు.ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తున్న రైతులను మోసం చేసిన వ్యవసాయానికి నష్టం వాటిల్లేలా నకిలీ విత్తనాలు అమ్మిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. డీలర్లు బాధ్యతగా ఉండాలి రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని వ్యవసాయానికి రైతుకు సహాయం అందించాలని కోరారు. పోలీస్ శాఖ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఎవరైనా గ్రామాలలో వచ్చిన నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని ఎస్పీ సూచించారు.నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులలో బాగా పని చేసిన సిసిఎస్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శివకుమార్ , ఎస్సై హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ లు విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోమ్ గార్డ్ మంజుల ఉన్నారు, , సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, ఆత్మకూర్ యస్ ఎస్సై శ్రీకాంత్, మోతే ఎస్సై యాదవెందర్ మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఈనెల 13న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ

## ఫెడరేషన్ ప్రతినిధి బృందం సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించిన

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*జూన్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఈనెల 13న బాలసంద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ.రాజు కోరారు.టిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం సమక్షంలో మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు



నాయిని రాజేందర్ రెడ్డి మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షి ంచారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని తెలిపారు. మహాసభకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. మహాసభకు ఫెడరేషన్ సభ్యులు కదిలి రాండిఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు పిలుపు ఈనెల 13న జరిగే ఫెడరేషన్ జిల్లా తృతీయ మహాసభకు ఫెడరేషన్ సభ్యులందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఈ మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి. బసవపున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు రాష్ట్ర నాయకులు హాజర వుతు న్నట్లు తెలిపారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయను న్నామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగేలా ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్, గిరెడ్డి అనిల్ రెడ్డి, దామెర వెంకటేష్, తోటకూర రామ్ దాస్, కొంద్రు దయాకర్, ఎం.శంకర్, ఎండీ భాష, ఈర్ల తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఎదురుచూపులే

## లబ్ధిదారులకు తప్పని నిరీక్షణలు

## యువ వికాసం ఆశలు అడియాసలేనా

## మంజూరి పత్రాల పంపిణీ వాయిదా

*భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త:*

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసంపథకం అమలులో తీవ్ర జాప్యమవుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రధానమైనవ్యవసాయరంగంతోపాటు, అనుబంధ రంగాలను, చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటుచేయించి యువతను స్వయం ఉపాధి మార్గంలోనడిపించే సదాశయంతో ప్రారంభించిన యువికాసం పథకాన్ని జూన్ 2న తెలంగాణ రాష్ట్రవిర్భావ వేడుకల్లో ప్రారంభించాలని హడావుడిచేశారు. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారుల నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించారు.మండల, మున్సిపల్ మున్సిపల్ స్థాయిలో ముఖాముఖి ఇంటర్వ్యూ నిర్వహించాల్సి ఉంది. రాజు యువ వికాస్ పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి గ్రౌండింగ్ చేయడానికి స్పష్టత లేకుండా పోయింది .ఫలితంగా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందిస్తామని ప్రకటించిఅధికారులు.. ప్రభుత్వ నిర్ణయంతో వాయిదా పడింది .తిరిగిఎప్పుడు మంజూరుపత్రాలు అందిస్తారో ప్రకటించకపోవడంతో నిరుద్యోగులు తీవ్రనిరాశకు గురవుతున్నారు.ఎస్సీ 3644,ఎస్టీ 1250,బీసీ కింద 4295,ఈబిసి కింద 1044,మైనార్టీ 269,క్రిస్టియన్ 80,మొత్తం మైనార్టీ కింద 349,మొత్తం 10582 యూనిట్లు ఉన్నట్లు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు.మీసేవ కేంద్రంలో రాజీవ్ యువ వికాసానికి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు .ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 50 వేల లోపు 35 40 యూనిట్లు మంజూరు కాగా 50 వేల నుంచి 1,00,000 లోపు 25 85, 1 లక్ష నుంచి రెండు లక్షల లోపు యూనిట్లు 2260 , రెండు లక్షల నుంచి నాలుగు లక్షల మధ్యలో 1290 యూనిట్లు, రెండు లక్షల నుంచి 3 లక్షల మధ్యలో 496 యూనిట్లు, మూడు లక్షల నుంచి నాలుగు లక్షల మధ్యలో 411 యూనిట్లు మొత్తం కలిపి 7042 యూనిట్లు మంజూరయ్యాయి. కాగా రాజీవ్ యువ వికాస్ పథకం 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యూనిట్లకు దరఖాస్తులు చేసుకోవాలంటూ ఇటీవల జిల్లా అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడంతో గంపెడు ఆశలతో నిరుద్యోగులు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రాయితీ నిధులను సద్వినియోగం చేసుకోవడానికి నిరుద్యోగ యువకులు గంపెడు ఆశలతో జూన్ రెండో తారీఖున మంజూరి ప్రొసీడింగ్ ఉత్తర్వుల కోసం నిరీక్షణ చేసిన ప్రభుత్వ నిర్ణయంతో మరోసారి వాయిదా పడడంతో నిరుద్యోగ యువకుల ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి. గతంలో కూడా ఎస్సీ కార్పొరేషన్ నుంచి అనేకమంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగులను అందజేసి ఏళ్లు గడిచిపోతున్న ఏ ఒక్క లబ్ధిదారునికి యాదాద్రి భువనగిరి జిల్లాలో లబ్ధిదారుల ఖాతాలో నయా పైసా జమ చేసిన దాఖలాలు లేకుండా పోయాయి. ఇదే పరిస్థితి రాజీవ్ యువ వికాస్ పథకంలో ఎదురవుతుందేమోనని నిరుద్యోగులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుద్యోగుల నుంచి తీవ్ర విమర్శలు ఎదురు కాకముందే ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సకాలంలో గ్రౌండింగ్ చేసి నిరుద్యోగులకు ఆపన్న హస్తం ఏ మేరకు అందిస్తారో వేచి చూడాల్సిందే.




# పెంచిన బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి

## బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

*పరకాల జూన్ 10 (ప్రభాత వార్త)*



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను 20 శాతం పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో పెంచిన బస్ ఛార్జీలు, విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, మళ్లీ 20 శాతం ఛార్జీలు పెంచి అమలు చేస్తే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు, ప్రధానంగా ఉన్నత విద్య కోసం బస్సులను నమ్ముకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. వీరు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థుల కోసం బస్సులు నడపడం లేదనీ, బస్సుల సంఖ్య పెంచి, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో ఛార్జీలు, బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్షణమే పాసుల ఛార్జీలు పెంపు ఆలోచనలు విరమించుకోవాలనీ, లేకుంటే బీజేపి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు.

# సౌడమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 10:*

మండల పరిధిలోని రాజవరం గ్రామంలోగ్రామ యాదవుల ఆహ్వాన మేరకు....యాదవుల కుల దేవత,శ్రీ లింగమంతుల సౌడమ్మ తల్లి జాతర మహోత్సవంలో....ముఖ్య అతిథిగా హాజరైన....నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిసౌడమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గారిని నిర్వాకులు శాలువాతోఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ మండల బి.ఆర్.యస్ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, తాజా మాజీ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ ఆంజనేయులు, బోయగూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెమలి సునీత కృష్ణారెడ్డి, మేకల గురువయ్య(మాజీ నీటి సంఘం చైర్మన్), కలమాచెరువు గురు లింగం(యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి),గ్రామ



బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు చుక్క పెద లచ్చయ్య,చింతకాయల నర్సింహా, సౌడబోయిన శ్రీను, కూన్ రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యం రెడ్డి,నరసరాజు, సంపసాటి శ్రీను,మల్లయ్య,రామసాని శ్రీను,నల్లగొటి శ్రీను,మహిళా నాయకురాలు అంజమ్మ,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు ఇసుక మల్లి,మద్ది మడుగు మహేష్,లింగాల శంకర్,పోలేపల్లి మురళీ,పిల్లి అంజయ్య,కప్పల సైదులు,మరియు యాదవ సంఘం యువత,పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

*పెద్దవూర జూన్ 10*

*ప్రభాతవార్త*



పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ తరి రాము అన్నారు. మంగళవారం పెద్దవూర కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ ప్రధానోపాధ్యాయులు, వర్కర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో తగు జాగ్రత్తలు వహించి మెనూ ప్రకారం ప్రతిరోజు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలను మా బడిలో చేర్పించండి

*పెద్దవూర జూన్ 9 ప్రభాతవార్త*



మీ పిల్లలను మా బడిలో చేర్పించండి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి సూచించారు. సోమవారం ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా పొట్టివాణి తండా గ్రామంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్. గంగమ్మ, అలాగే జడ్.పి.హెచ్.ఎస్ పెద్దవూర పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ బాబు, .అరవింద్ రెడ్డి,కొళ సైదులు, తల్లితండ్రులు. విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాటాడుతూ 5 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం కల్పించే అన్ని ఉచిత సౌకర్యాలు ఉపయోగించుకోవలని తల్లిదండ్రులు లను కోరారు. ఉచితంగా ఇచ్చే పాఠ్య పుస్తకాలు. రెండు జతల యూనిఫాం, రాగిజవా. మధ్యాన భోజనము ఉచిత నాణ్యమైన విధ్యనిష్ణాతులైన ఉపాధ్యాయులు వ0టి వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**కట్టంగూర్, జూన్ 10, ప్రభాతవార్త** భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కట్టంగూరు మండల డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం మండలంలోని కట్టంగూర్ మండలంలోని బొల్లేపల్లి, చెరువు అన్నారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. భూ సమస్యలపై రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. చెరువు అన్నారం గ్రామంలో 70 గ్రామంలో, బొల్లేపల్లిలో 43 మంది రైతుల నుంచి దరఖాసులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ప్రియదర్శిని, శ్రీనివాస్, రవి, బాలరాజు, భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇండ్లూరులో భూభారతి రెవెన్యూ సదస్సు

## తాహశీల్దార్ పరశురాములు

*జూన్ 10 ప్రభాతవార్త తిప్పర్తి*



ఇండ్లూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం తాహశీల్దార్ కొత్తపల్లి పరశురాములు ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు గ్రామానికి చెందిన పలు రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామపంచాయతీలో నెలకొన్న భూ సమస్యలు సత్వర పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తాహశిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం వందరోజుల వనమహోస్తం

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 10*



అభివృద్ధికి తొలిఅడుగు కార్య క్రమములో భాగంగా నందికొండ మున్సి పాలిటీ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యం మెడికల్ చెకప్ నిర్వహించడం జరిగింది ఇందులో మెడికల్ డాక్టర్లు హరికృష ఇతర సిబ్బంది ,కార్మికులు ,మెప్మా సిబ్బంది సురేష్ ,మేప్మా ఆర్పీలురత్నకుమారి ,రేణుక ,వరలక్ష్మి .తదితరులు హాజరైనారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**డిండి, జూన్ 10, ప్రభాతవార్త** 2025,26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడిబాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండల పరిషత్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గడపగడపన ప్రచారం నిర్వహించి బడీడు పిల్లలను గుర్తించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.రామారావు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ఆటపాటలతో రకరకాల కృత్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అలసట లేకుండా విద్యను బోధించడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అనగా ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనంలో భాగంగా వారానికి మూడుసార్లు గుడ్లు, మూడుసార్లు రాగి జావా అందిస్తూ విద్యార్థులకు మంచి న్యూట్రిషన్ భోజనం అందివ్వబడుతుందన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

*గరిడేపల్లి, జూన్10, ప్రభాతవార్త :*



మండలంలోని కీతవారిగూడెంలో ఆర్థిక ఇబ్బందులతో ఒక యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు మహేష్ (36) కీతవారిగూడెంలోని హెచ్ పి పెట్రోల్ బంకులో పనిచేస్తూ మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నారు. దీంతో పిల్లల చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ జీవితంపై విరక్తి చెంది భార్య బయట షాపు వద్దకు వెళ్లి వచ్చేసరికి ఇంటిలో ఉరివేసుకొని చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు మహేష్ భార్య గుండు సంధ్యావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే - ఎంఈఓ

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 10*



నాణ్యమైన విద్య, మంచి భోజనం, ఉచిత పుస్తకాలు వంటి సదుపాయలతో తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు కేవలం ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని అన్నారు నార్కట్పల్లి మండల విద్యాధికారి ,పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లెంల ప్రధానోపాధ్యాయులు కుకుట్ల నర్సింహ్మ అన్నారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణవెళ్ళెంల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే,ప్రభుత్వ పాఠశాల మిన్న అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు బోధన అనుభవాలు, వృత్తి నైపుణ్యాలు కలిగి, నాణ్యమైన విద్యను,ఆటపాటలతో,ప్రత్యక్ష అనుభవాలను కల్పిస్తూ సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధిస్తారని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, విశాలమైన ఆట స్థలము,చల్లని, పచ్చని వాతావరణం, కంప్యూటర్తో బోధన, ఇంగ్లీషులో ప్రావీణ్యం పెంచడం కోసం ఇంగ్లీష్ ల్యాబ్ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతగానో ఉపయోగపడతాయి కావున పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ పెద్దలను, విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రహ్మణవెళ్ళెంల ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త*

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. వంద రోజులు ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ లోని 2, 9, 10 వార్డులను ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని కోరారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్ కుమార్ మున్సిపల్ కార్మికులు ఉన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్స్పోయినాయి**

కాసం అరుణశ్రీ w/o శ్రీరాములు చండూరు మున్సిపాలిటీ నల్లగొండ జిల్లాకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 2317/2002. ,, ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 47/2025కు చెందిన వి. తేదీ.28. 05.2025. (బుధవారం) న నేను హైదరాబాదు నుండి చండూరు కి ఆటోలో వస్తుండగా చండూరు పట్టణంలో గల ఇందిర గాంధీ చౌరస్తాలో పోయినాయి. నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ దొరికిన వారు 9949710728. నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరని మనవి...

# నాణ్యమైన విత్తనాలు అందించాలి



**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:** వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధమవుతున్న తరుణంలో నకిలీ విత్తనాల భారీన పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సీజన్ ప్రారంభానికి ముందే సరిపడా ఎరువులను అందుబాటులో వుంచడంతో పాటు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని మేజర్, మైనర్ కాలువలకు వెంటనే మరమ్మతులు నిర్వహించి, సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ కె జహీర్, నాయకులు గురవయ్య, వాసు, పల్లపు నాగేశ్వరరావు, అచ్చయ్య, కోటిరెడ్డి, ఖాసిం, వెంకయ్య, గోవిందులు, సాంబశివరావు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో ముదిరాజులకు చోటు కల్పించడం హర్షణీయం



**అనంతగిరి జూన్ 10 ప్రభాత వార్త:** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తోపాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కు ముదిరాజులు ధన్యవాదాలు తెలిపారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజుకు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు ముదిరాజ్ సంఘం సభ్యులు సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోదాడ మత్స్యకారులు సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న మాట్లాడుతూ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లను పాలనలో భాగస్వాములను చేశారని తెలిపారు. అందుకు ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం ఉదాహరణ అని కొనియాడారు. కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన ను బీసీలందరూ వినియోగించుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు రాజకీయంగా బలపడాలని సూచించారు. మనలో రాజకీయ చైతన్యం వస్తేనే మన బిడ్డలు రాజకీయంగా బలపడితేనే మన జాతులకు గుర్తింపు వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అనంతగిరి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చాపల నాగేంద్ర, మండలం కార్యదర్శి గాదె వీరనాగులు, అనంతగిరి ఉపాధ్యక్షులు కంటు విజయ్, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గాదె వెంకన్న, వాయిల సింగారం మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ కంటూ నాగేశ్వరరావు, వాయిల సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు, జెర్రిపోతుల నాగేశ్వరరావు, చేపల వీరయ్య, లింగన్న, బోయిన వెంకటేష్, చిదుముల నవీన్, గాదె వీరయ్య, వాయిల సింగారం గ్రామ మాజీ సర్పంచ్ గూడ పురి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించుకోవాలి: అదనపు కలెక్టర్ రాంబాబు



**నడిగూడెం, జూన్ 10,(ప్రభాతవార్త)** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య లకి పరిష్కారం లభిస్తున్నందున అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేయనుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మంగళవారం నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రత్నవరం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సు ద్వారా 113 దరఖాస్తులు అందజేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూములకి సంబందించి అన్ని సర్టిపికెట్లు జత చేసి భూ సమస్యలను ధరఖాస్తు రూపంలో సమర్పించాలని తదుపరి అధికారులు క్షేత్రస్థాయి లో విచారణ చేసి సమస్య పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. రత్నవరం గ్రామంలోని రేషన్ దుకాణంను అదనపు కలెక్టర్ సందర్శించి ప్రజలు ఇబ్బందిపడకుండా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సన్నబియ్యం మూడు నెలలకి సరిపడేవి ఒక్కేసారి పంపిణి చేయాలని రేషన్ డీలర్ ను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యత బాగున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి వేసవి సెలలు అనంతరం పునః ప్రారంభం అవుతున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రేషన్ సరుకులు వ్యాలిడిటీ తేది పరిశీలించి పిల్లలకి అందించే పోషక ఆహారం లో నాణ్యత పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్లు సరిత, హిమబిందు, సీనియర్ అసిస్టెంట్ కళ్యాణి, ఆర్ ఐ రాంబాబు, కార్యదర్శి శ్రీను, అంగన్వాడీ టీచర్ కమలమ్మ, రేషన్ డీలర్ కిరణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలి



**అనంతరిగి జూన్ 10 ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడంలో స్కావెంజర్లు ముందుండాలని మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మండల వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన స్కావెంజర్లకు ట్రైనర్ విప్పర్ల రమేష్ ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో శుభ్రతను పాటించాలన్నారు. పాఠశాలలో టాయిలెట్లు శుభ్రంగా ఉంచడంతోపాటు మొక్కలను విరివిగా పెంచే బాధ్యత కూడా స్కావెంజర్లదేనని అన్నారు. ప్రతీ పాఠశాలలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత కోసం ప్రభుత్వం చీపుర్లు, బ్రష్‌లు, టాయిలెట్ క్లీనర్లు అన్ని రకాల సామాగ్రిని అందజేస్తుందన్నారు. ఏ పాఠశాలలోనైనా శుభ్రత పాటించకుంటే ఆ పాఠశాలకు చెందిన స్కావెంజర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కార్మికులకు సైతం శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పురుషోత్తం రావు, త్రిపురవరం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీ మ్మనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు అందరికి లభించాలి



**కోదాడ, జూన్ 10, ప్రభాతవార్త:** గౌడుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి సురమామ తల్లి ఆశీస్సులు అందరికి లభించాలని న్యాయవాది, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కే ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి నూతన గుడి ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా ముడుపులు చెల్లించే కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ మాట్లాడుతూ శివుడి కంటములో నుంచి ఉద్భవించిన వారే కంఠమహేశ్వరుడని, అన్ని వర్గాల ప్రజలు కంఠమహేశ్వరుని ఆరాధించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కాసాని సత్యం, ఇర్ల సీతారామిరెడ్డి ,ఇర్ల నారపురెడ్డి ,సుమన్ రెడ్డి, ఇర్ల వరహాల రెడ్డి, కారింగుల నరేష్ తదితర గౌడ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:** 202526 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పథకం కింద జిల్లాలోని లంబాడ, ఎరుకల కులాల విద్యార్థులకు 72 సీట్లు మంజూరైనందున దరఖాస్తులు చేసుకోవాలని కోరుతున్నారు. ఈ పథకం కింద మూడవ తరగతికి 36 సీట్లు, ఐదవ తరగతికి 18 సీట్లు, ఎనిమిదవ తరగతికి 18 సీట్లు కేటాయించారు. దరఖాస్తులను ఈనెల 13 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితంగా అందజేస్తారని అధికారులు తెలిపారు. సంబంధిత పత్రాలను ఈనెల 17 వరకు అందజేయాలన్నారు. ఈనెల 20న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సమక్షంలో విద్యార్థుల ఎంపికకు లక్కీ డ్రా తీస్తారు.

## సీతయ్య మరణం పార్టీకి తీరని లోటు



**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అనునిత్యం పాటుపడిన గుడిపల్లి సీతయ్య అకాల మరణం పార్టీకి పూడ్చలేని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. సోమవారం అనారోగ్యంతో మృతిచెందిన నడిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గుడిపల్లి సీతయ్య మృతదేహం పై సైదేశ్వర రావు, నారాయణ పార్టీ జెండా కప్పి, పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంకితభావంతో పార్టీ ఉన్నతికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి సీతయ్య అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ కె జహీర్, జిల్లా నాయకులు కొల్లు గురవయ్య, మోతే మండల అధ్యక్షుడు కోడె వాసు, నాయకులు కోటిరెడ్డి, అచ్చయ్య, వెంకయ్య, ఖాసిం, గోవింద్, సాంబశివరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంతాపం

**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:** సీనియర్ నాయకుడు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిపల్లి సీతయ్య మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు .మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సీతయ్య మృతి దేహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు .పార్టీలు వేరైనాప్పటికి సిద్ధాంతల కోసం పార్టీ అధికారం లేకున్నా గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం నిజమైన కార్యకర్తగా గత ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తో టిడిపి కలిసి పోరాటం చేశారన్నారు. ప్రజల తరపున పోరాడుతూ టీడీపీ పార్టీకి ఎంతో సేవ చేశారని సీతయ్య సేవలు మరువలేని దన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గుండు శీను దున్న శ్రీను మాజీ వార్డ్ నెంబర్లు పల్లపు శ్రీను గుండు లింగరాజు గుండు శ్రీను ఏలుగూరి అస్మా నాగరాజు విజయ్ వంశీ శ్రీకాంత్ మధు దినేష్ తదితరులు నివాళులర్పించారు.

## సిపిఎం శిక్షణ తరగతులకు తరలిన నాయకులు

**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:**



హుజూర్నగర్ పట్టణంలో మంగళవారం ప్రారంభమైన జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు నడిగూడెం మండలం నుండి సిపిఎం నాయకులు తరలి వెళ్లారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్కే లతీ బాబు, పి హనీఫ్, ఎస్కే సైదా హుస్సేన్, ఎస్కే మస్తాన్, సంపత్ పిచ్చయ్య, మల్లెల వెంకన్న, కేసగాని భద్రయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, పప్పుల విజయ్ కుమార్, ఎస్కే నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగహన సదస్సు

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణములోని 24వ వార్డు శివ మఠం వద్ద మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యుడు, సీనియర్ నాయకుడు చల్ల గురుగుల రఘుబాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదల కల తీరనుందని అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశముతో ఇందిరమ్మ ఇండ్ల పథకం తెచ్చి 5 లక్షలు మంజూరు చేయడంతో పేదవారి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. విడతలవారీగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.అందులో భాగంగా 24వ వార్డులో మొదటి విడతలో 34 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎ.ఇ రవీందర్ రెడ్డి లబ్దిదారులకు ఇళ్ళ నిర్మాణం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఇందిరమ్మ



ఇండ్ల కమిటి సభ్యులు గంగరాజు సూర్యప్రకాష్, కమ్మ మల్లీశ్వరి, వెంకట్, మహ్మద్ మసూద్, వార్డు ఆఫీసర్ రాధిక, ఆర్.పి. సిద్ధేశ్వరి, వార్డు నాయకులు దొప్ప కుమార్, కమ్మ రమేష్, రత్నాపురం రాజు, రంకె భారతమ్మ, మైలారం క్రిష్ణవేణి, సిద్ధెంకి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదింటి కల సహకారం

*వలిగొండ జూన్ 10 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదింటి కల సహకారం అయిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలానికి చెందిన 586 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 మంది నిరుపేదలకు మొదటిదప ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాని వారు నిరాశ పడవద్దని, దఫలవారీగా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేస్తామని, ఇండ్లు మంజూరు అయిన వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నాలుగు దఫాలుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి బీదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తాగు లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం గత ముఖ్యమంత్రి 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని, ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందివ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల కష్టాలు తెలుసుకొని వారికి గూడు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నిర్ణయించాలని, ప్రతి బీదవాడు ధనవంతులు తిన్న సన్నబియాన్నే తినాలన్న సదుద్దేశంతో రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందజేస్తున్నారని అన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సాగునీటి కాలువలకు నిధులు మంజూరు చేయించానని త్వరలో పనులు ప్రారంభించి రైతాంగానికి సాగునీరు అందించే బాధ్యత నాదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, పిఎసిఎస్ చైర్మన్ సుర కంటి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, నాయకులు నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్,తుమ్మల యుగంధర్ రెడ్డి, నీరజ రెడ్డి,బద్దం సంజీవరెడ్డి,బోళ్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య,సహదేవ్, కొండూరు భాస్కర్, సాయి, కాసుల వెంకన్న చిట్టడి జనార్దన్ రెడ్డి, చెరుకు శివయ్య, పర్వతం నరసింహ, గూడూరు శివశాంతి రెడ్డి,వివిధ గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని కలెక్టర్ కు వినతి

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార*



:భువనగిరి పురపాలక సంఘంలో పనిచేయుచున్న ఎన్ఎంఆర్, ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, నీటి సరఫరా కార్మికులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి మార్చి 2025 నెలకు సంబంధించిన వేతనాల విషయమై బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబోతుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఇదే విషయంపై గతంలో వినతి పత్రం అందజేయగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయం వారికి గుర్తుచేయగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇట్టి విషయమై ఆర్థిక శాఖ వారికి తెలియజేయడం జరిగిందని, ఇట్టి పని కూడ పురోగతిలో కూడా కలదని వీలైనంత త్వరలో వారికి వేతనాలు జమ చేయబడుతాయని అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త*



: ఈనెల 14న జిల్లాలోని అన్ని కోర్టుల ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత తెలిపారు. దీనికి గాను మంగళవారం న్యాయవాదులు, పోలీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి అధిక కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు. అనంతరం కక్షి దారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకొని కేసులను పరిష్కరించుకొని శాంతియుత వాతావరణంలో జీవించాలని తెలియజేశారు. గుర్తుతెలియని వాహనంతో రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నష్ట పరిహార పథకంపై పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి తగు చర్యలకై తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దేవాలయం అద్భుతంగా నిర్మించారు

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త*

: స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అద్భుతంగా నిర్మించారని దిపాస్ పట్నాయక్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాకు దైవదర్శనానికి విచ్చేసిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూరి జగన్నాథ్ నియోజవర్గ శాసనసభ్యులు దిపాస్ పట్నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా యాదాద్రి శ్రీ లక్ష్మీ మనరసింహస్వామి వారిని దర్శనం చేసుకొని అనంతరం పట్టణ పరిధిలోని స్వర్ణగిరి దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని, విష్ణుమూర్తిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమోటో అందజేశారు. ఈ సందర్భంగా దిపాస్ పట్నాయక్ మాట్లాడుతూ 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇన్చార్జిగా పనిచేసిన అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేశారు.






## ప్రారంభోత్సవానికి ప్రభుత్వ పాఠశాలలు సిద్ధం

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త*



:జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం భువనగిరి పురపాలక సంఘ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో మున్సిపల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జి. రామలింగం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభోత్సవం ఉన్నందున విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పాఠశాల పరిసరాలలోని పిచ్చి మొక్కలు, టాయిలెట్స్, నీటి సంపులను శుభ్రం చేయడం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, సానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది, పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు భరోసా

*భువనగిరి రూరల్ జూన్ 10 ప్రభాతవార్త :*

ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 60 వేల చెక్కును మంగళవారం భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన బడుగు యాదగిరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదర్శ రైతుల మండల అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడమంచి సాయిలు, అందే రాములు, రచ్చ సత్తయ్య, బడుగు శ్రీశైలం, బొడ్డుల సిద్దేశ్వర్, కళ్లెం రాములు, చేగురి ఈశ్వరయ్య, పోలేపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు వస్తుందా..

### అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రాదా?

*వలిగొండ జూన్ 10 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పింది కానీ క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఆ పార్టీ నాయకుల మనుషులకే ఇల్లు కేటాయిస్తున్నారని, అన్ని అర్హతలు ఉన్న పేదలకు ఇల్లు రావా అనీ సీపీఎం శాఖ కార్యదర్శి కవిడే సురేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం వలిగొండ మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన సందర్భంగా సురేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వలిగొండ మండలంతో పాటుగా గోకారం గ్రామంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిన అధికారులు ఆ పథకం యొక్క నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా ఇల్లు కేటాయించారని,ఒక వైపు సామాజిక న్యాయం పాటించి కుల గణన ప్రకారం ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే గ్రామాలలో నాయకులు సామాజిక వర్గానికి సగం ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అనీ అన్నారు.గోకారం గ్రామంలో భార్య భర్తలు ఇద్దరు వికలాంగులు అయినా లిస్టు లో పేరు లేదని జిల్లా కలెక్టరు కార్యాలయంలో విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని,గ్రామంలో సెంటు భూమిలేని పేదలకు కాకుండా రాజకీయ కోణంలో ఆలోచించి వారికి కాకుండా వారి కార్యకర్తలకే ఇల్లు కేటాయించడం సరైంది కాదని,రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగి నిబంధనలు తుంగలో తొక్కిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వలన నిజమైన లబ్ధిదారులు మోసపోయారని అన్నారు.

# మర్రిగూడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

**మర్రిగూడ,10జూన్.(ప్రభాతవార్త):**
గతంలో ఇచ్చిన సీలింగ్ భూములు సాగుకు యోగ్యంగా ఉన్నట్లయితే సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ





సదస్సుల సందర్భంగా మంగళవారం ఆమె నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం, ఖుదాబక్షిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంలో పలువురు రైతులు గతంలో ప్రభుత్వం తమకు సీలింగ్ భూములు ఇచ్చిందని,ఆ భూములకు నూతనంగా పట్టాపాస పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించగా, కలెక్టర్ ఇందుకు స్పందిస్తూ సీలింగ్ భూములు వ్యవసాయసాగుకు ఉపయోగంగా ఉంటే పట్టా పాస్‌పుస్తకాలు ఇస్తామని తెలిపారు.ఏదైనా కారణంచేత రైతులెవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరుకానిపక్షంలో ఈ నెల 20వరకు తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.వ్యవసాయ పొలాల్లో నిర్మాణాలు ఉండటం,వ్యవసాయ యోగ్యంకాని భూములు ఉన్నట్లయితే తక్షణమే రైతులే స్వచ్ఛంధంగా "నాలా" చేసుకోవాలని, లేదంటే అలాంటివాటిని గుర్తించినప్పుడు పెద్ద ఎత్తున జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మర్రిగూడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని



ఆకస్మికంగా తనికీ చేసి,ఓపి,ఇన్ పేషెంట్ రిజిస్టర్‌లను,మందుల స్టాక్ రిజిస్టర్‌లు తనిఖీ చేయడమేకాక,ఫార్మసీలో మందుల ఎక్స్‌పైరీ తేదీలు,ఇతర వివరాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సామాజికంగా ఎదగాలి

**చండూరు,10జూన్.(ప్రభాతవార్త):**
తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని,ఇకపై సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికిముందుకు నడవాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్నమాదిగ అన్నారు.మండలంలో గల అంగడిపేట గ్రామంలో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆకారపు ఏసురాం మాదిగ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడంవల్ల విద్య,ఉద్యోగ,సంక్షేమ, రాజకీయ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.మాదిగల పక్షాన దండోరా ఉద్యమాన్ని ప్రారంభించి 30ఏళ్లుగా రాజీలేని పోరాటాన్ని నడిపించి నేడు రెండు తెలుగు రాష్ట్రాలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయించిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు.నేడు రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో 9శాతం మాదిగలకు దక్కాయని,మాదిగ విద్యార్థులు,నిరుద్యోగులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని రాణించాలన్నారు. వర్గీకరణ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి సమాజంలోని అన్ని కులాలవారు తమ



మద్ధతును తెలిపి అండగా ఉన్నారన్నారు.ఎమ్మార్పిఎస్ ఉధ్యమానికి శ్రేయోభిలాషులుగా ఉన్నవారిపట్ల కృతజ్ఞతగా ఉంటామన్నారు.అందులోభాగంగా జులై 7న ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించి అన్ని కులాలవారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని తెలిపారు.ఆ రోజున అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పిఎస్ జెండాలను ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా గంగిడి పుట్టినరోజు వేడుకలు

**చండూరు,10జూన్.(ప్రభాతవార్త):**
భారతీయ జనతాపార్టీ చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్‌ల ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ డా.గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సమీపంలో కేక్‌కట్‌చేసి బాణసంచా కాల్చి సంబరాలుజరిపి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డా.గంగిడి మనోహర్‌రెడ్డి నిరంతరం పార్టీ అభివృద్ధికోసం పని చేస్తూ పదవి ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై కొట్లాడుతూ ఉంటారని,వారు ఆయురారోగ్యాలతో ఉండి నిరంతరం ప్రజా క్షేత్రంలో కొనసాగాలని,రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీను,చిలుకూరి అశోక్, కల్లెం సురేందర్‌రెడ్డి, మాదగోని నాగార్జున,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్,ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి,కోమటి ఓంకారం,చెనగాని



శేఖర్,సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్,తిరందాసు శ్రీను,దుస్స గణేష్,కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం,నిమ్మల వెంకన్న,గన్నవరం నాగరాజు,బోయపల్లి కిరణ్,మండల నాయకులు నారపాక మహేందర్,ఇడికూడా మోహన్,జక్కలి సందీప్‌యాదవ్, వర్కాల గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేయాలి

**చింతపల్లి,10జూన్.(ప్రభాతవార్త):**



బూత్ స్థాయినుండి బిజెపి పార్టీని నిర్మాణం చేపట్టి ప్రజలమధ్యలో పార్టీని నిలిపేలా పని చేసేందుకు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో గ్రామ బూతు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.17వ బూత్ అధ్యక్షునిగా కట్ట నరసింహ,18వ బూత్ నాగిళ్ల వంశిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,మాజీ మండలాధ్యక్షుడు రమేష్,సీనియర్ నాయకులు రామకృష్ణ,మాజీ ఎంపిటిసి అనిత,మాజీ ఉప సర్పంచ్ బోరిగం జంగయ్య,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న నారయ్య మృతి బాధాకరం

**చింతపల్లి,10జూన్.(ప్రభాతవార్త):**



నర్రావుల చిన్న నారయ్య మృతి బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నెల్వాలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలాగోని శారదా వినోద్‌గౌడ్ అన్నారు.నెల్వాలపల్లి గ్రామానికి చెందిన నారాయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా,విషయం తెలుసుకున్న శారదా వినోద్‌గౌడ్ స్వగ్రామంలో నారయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వారివెంట వార్డు నెంబర్ దాసరి మల్లయ్య,బెల్లి లింగయ్య,శేఖర్,భాస్కర్,శ్రీకాంత్,నిఖిల్ ఉన్నారు.




## గట్టుప్పల్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సు



**గట్టుప్పల్,10జూన్.(ప్రభాతవార్త):**
గట్టుప్పల్ మండలంలోని రైతువేదికలో రైతుల భూమి సమస్యలపై మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును అడీషనల్ కలెక్టర్ జె.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులనుంచి ప్రత్యక్షంగా ధరఖాస్తులను స్వీకరించారు.రైతులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు,డిజి సుకన్య,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మనోహర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**గట్టుప్పల్,10జూన్.(ప్రభాతవార్త):**



బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైద్రాబాద్‌లోని సైదాబాద్‌లో ఆయన నివాసంలో గట్టుప్పల్ మండల బిజెపి నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నల్లగొండజిల్లా కౌన్సిలింగ్ నెంబర్ రాపోలు గోపీనాథ్,బిఎంఎస్ నాయకులు సంగం రమేష్, బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షుడు పంకేర్ల వెంకటేష్‌యాదవ్,గట్టుప్పల్ మండల బిజెపి మండల కార్యదర్శి మాదగోని భిక్షంగౌడ్,బూతు అధ్యక్షుడు బెలిజ శంకర్,మండల నాయకుడు అవురోజు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సందర్శించిన కర్నాటి



**గట్టుప్పల్,10జూన్.(ప్రభాతవార్త):**
గట్టుప్పల్ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి స్థానిక భూసమస్యలు,బాట పంచాయతీ వివాదాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూముల వివాదాలు,బాట పంచాయతీలు రైతులకు పెద్ద సమస్యగా మారాయన్నారు.ఇటువంటి సమస్యలను అధికారులు వేగంగా పరిష్కరించాలని అన్నారు.రైతులకు న్యాయం జరగాలంటే భూ వ్యవహారాలను పారదర్శకంగా,త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.గ్రామస్తులు తమ సమస్యలను రెవెన్యూ అధికారులకు తమ సమస్యలను వినిపించడంతోపాటు సిపిఎం నేతలు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు.భూ సంబంధిత సమస్యలపై ప్రజా పక్షనాన పోరాటం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,విశ్వనాథచారి, మాజీసర్పంచ్ కర్నాటి అశోక్,బొబ్బలి చంద్రయ్య,కర్నాటి గోవర్ధన్,కుండే సత్తయ్య,మల్లయ్య, పసుపుల చెన్నయ్య,యుగంధర్, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దైద రవీందర్

నకిరేకల్, ప్రభాతవార్త .జూన్ 10



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రకటించిన ప్రధాన కార్యదర్శులలో, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కష్టకాలంలో కార్యకర్తలను నడిపిస్తూ పార్టీకి సేవ చేసి దైద రవీందర్ నితిదిది గుర్తించి టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి గా నియమించారుఈ నియామకం పార్టీకి బలాన్నిస్తుందనిమరియు కార్యకర్తలకు నూతనోత్సాహాన్ని ఇస్తుందని అందరూ హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా వారు మాటా్లడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బలోపేతం కోసం , కార్యకర్తల కోసం నిస్వార్థంగా పని చేసానని తన సేవలకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ప్రధాన కార్యదర్శి గా నియమించి నందుకు తిదిది పెద్దలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాకు మార్గదర్శకులు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , లీలిత కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## సిద్దిపేట జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న గాజుల సుకన్య. శ్రీనివాస్

నకిరేకల్. ప్రభాతవార్త. జూన్ 10



మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతా రావు ఆదేశానుసారం మండల్ బ్లాక్ బూత్ మహిళా కాంగ్రెస్ కమిటీల నిర్మాణం కోసం సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మక్క అధ్యక్షతన జరిగిన మహిళల విస్తృతస్థాయి మీటింగుకు హాజరై సంస్థాగతంగా మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేసి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెంకట సుబ్బమ్మ సెక్రెటరీ అరుణ , ఆ జిల్లా మండల్,బ్లాక్ బూత్ మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## యోగా ప్రాణాయామంతో ఏకాగ్రత సాధించవచ్చు

చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త



యోగ ప్రాణాయామం చేయడం వల్ల జ్ఞాపకశక్తి ఏకాగ్రత మెరుగవు తుందని మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ హైస్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా మాసరోత్సవాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు యోగ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండె ఆరోగ్యానికి హాని కలిగించే కొలెస్ట్రాల్ హైబీపీ, అధిక బరువు కంట్రోల్ చేయడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. యోగా ఇన్స్పెక్టర్ కెబి ప్రసాద్ అనంతరం హరిత యోగ కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి, యోగ ఇన్స్పెక్టర్ కెబి ప్రసాద్, హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబా కౌసర్ , హోమియో డిస్పెన్సరీ ఫార్మసిస్ట్ సరిత, మహిళా యోగ ఇన్స్పెక్టర్ కన్నబోయిన వైష్ణవి, ఆశా వర్కర్లు సైదమ్మ, జయమ్మ, శైలజ,గీత, రజిత, కవిత, అంగన్వాడి టీచర్ అపర్ణ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఈరమల్ల చంద్రయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి మృతుడి కుటుంబానికి పంపించిన రూ.5వేలు నగదును ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి స్వామి, వరికుప్పల ఎల్లయ్య, బక్కతట్ల వెంకన్న (పెద్దగొల్ల), రుద్రారపు లక్ష్మణ్, కొత్త నాగరాజు, చిలివేరు పరమేష్, మహమ్మద్ షరీఫ్, ఆవుల యాదయ్య, మహమ్మద్ రహీమ్, దేశపాక శ్రవణ్, ఆవుల వెంకటేష్, బోయపల్లి రాజు, ఆవుల కిరణ్, మామిడి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి

చిట్యాల రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :



కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు అందరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సభ్యులు అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం రాష్ట్ర బృందం సందర్శించింది. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితోపాటు ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎన్డీటీ డ్రగ్ ద్వారా చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని సభ్యులు పేర్కొన్నారు. కుష్టు వ్యాధి సర్వే (ఎల్సీడీసీ) గురించి వివరించారు. పీహెచ్సీలోని రికార్డులు, రిపోర్ట్ లను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ, రాష్ట్ర బృందం వెంకటేశ్వర చారీ, సకలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ, పీఎంవో భగవాన్ నాయక్, డీపీఎం హనీఫ్, సూపర్ వైజర్లు శ్యామల, లక్ష్మీ, శ్రీనివాస్ చక్రవర్తి, స్టాఫ్ నర్స్ ప్రసన్న కుమారి, ఫార్మాసిస్ట్ హేమ, వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, విక్రమాదిత్య, ఏఎన్ఎం స్వప్న ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కట్టంగూర్,జూన్ 10, ప్రభాతవార్త

మండలంలోని అయిటిపాముల గ్రామంలో ముందస్తుగా 3నెలల రేషన్ బియ్యం ఒక్కసారి ఇస్తున్న సందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీజీకి అభినందనలు తెలుపుతూ మోడీజీ చిత్రపటానికి గ్రామస్తులతో కలిసి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ఆందరం దేశరక్షణకై దేశసేవలో ముందుండాలని మోడీ జీ ప్రభుత్వం మనదేశాన్ని 11 సంవత్సరాలలో ప్రపంచం లో మన ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి ఉండేందుకు మోడీజీ పడిన శ్రమ నభూతో నాభవిష్యత్తు అన్నారు. మోడీజీ సుపరిపాలనలో మహిళా సాధికారత రైతు ధాన్యం కొనుగోలు, పేదలకు ఉచితంగా ధాన్యం కొనుగోలు, ఉచితంగా రేషన్ బియ్యం అనేక పథకాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. మోడీ జీ చేస్తున్న కృషిని ప్రతి భారతీయుడు తనవంతుగా కృషి చేస్తూ దేశసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం బీజేపీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగు సుధాకర్ గౌడ్, తాటిపాముల శ్రీనివాస్, పబ్బు వినయ్, సత్యనారాయణ, రామమూర్తి పాల్గొన్నారు.




## ఎంపీడీవో కార్యాలయంలో పెన్షన్ పంపిణీ చేయాలి

చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త



చిట్యాలలో ఫ్లై ఓవర్ పనులు జరుగుతుండటంతో పోస్ట్ ఆఫీస్ మరోకవైపు ఉన్న లబ్దిదారులైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతుతువులు రోడ్డు దాటాల్సి ఉంటుంది. రోడ్డు దాటడానికి వీలుకాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు స్పందించి స్థానిక చంద్రపురి కాల నుండి జమ్మి నగర్ వరకు గల లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో పెన్షన్ పంపిణీ చేయాలని చిట్యాల యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జిట్ట బిక్షం విజ్ఞప్తి కోరారు.

## గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - ఎమ్మార్వో

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 10



మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి కావున ప్రజలు వీటిని సద్వినియోగపరుచుకుని దరఖాస్తు చేసుకోవాలని, చాలా గ్రామాలలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మండల తహశిల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం మండలంలోని యల్లారెడ్డి గూడెం, అమ్మనబోలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో రెవెన్యూ సదస్సులో మొత్తం 108 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో కె.వి తరుణ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,బి. శ్రీనివాస్ మండల సర్వేయర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా అమ్మనబోలు గ్రామం లో రెవెన్యూ సదస్సులో మొత్తం 177 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్ రామకృష్ణ, నాయబ్ తహసిల్దార్ ,ఏ భవాని, అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,జె వెంకటయ్య జూనియర్ సహాయ కులు మరియు కార్యాలయం సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాలుని సన్నిధిలో సుదర్శన హోమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 10

శ్రీహరికి ప్రీతికరమైన పౌర్ణమి తిథిని పురస్కరించుకుని నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో నేడు దివ్య సుదర్శన హోమమును ఉదయం 11 గంటలకు అర్చకుల పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మరియు అభివృద్ధి కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని చైర్మన్ కోరారు. హోమ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు వారి వివరాలను కమిటి సభ్యులకు ప్రత్యక్షంగా కానీ, చరవాణి నెం.8978991500,9949034526లపై సంప్రదించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# విద్యార్థుల నమోదుపై దృష్టి కేంద్రకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాత వార్త . జూన్ 10** మంగళవారం కలెక్టర్ ఉదయాదిత్య భవన్లో విద్యాశాఖ అధికారులతో పాటు మండలాల ప్రత్యేక అధికారులతో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షి ంచి మాట్లాడుతూ. మధ్యలో బడి మానేసే వారి శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో మండలాల ప్రత్యేక అధికారులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి పాఠశాల వారిగా గత సంవత్సరం విద్యార్థుల నమోదు,ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పై నివేదిక సమర్పించాలని ,అలాగే ప్రతి కేజీబీవీ, వారీగా విద్యార్థుల నమోదు వివరాలను సమర్పించాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల నమోదు, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాలు, మధ్యహన్న భోజనం,విద్యార్థుల యూనిఫామ్, భవిత కేంద్రాల సంసిద్ధత,మధ్యలో బడి మానేసేవారు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలలో అన్ని సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు . 12 న పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా 12 ,13 న టీచర్లు, తల్లిదండ్రుల మెగా సమావేశాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే విద్యార్థులు మధ్యలో బడి మానేయకుండా చర్యలు చేపట్టాలని, పాఠశాల సెలవుల తర్వాత చాలా మంది బడి మానేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అలా జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అందరూ తిరిగి బడిలో చేరే విధంగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రతి పాఠశాలలో రెండు రోజుల పాటు పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించాలని చెప్పారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డీఈఓ బిక్షపతి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి,ఎం ఈ వోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట"

చిన్న పిల్లల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**...నల్గొండ టౌన్ జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహార పంపిణీ, పాఠశాల పూర్వ విద్యా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు 5 ఏళ్లలోపు పిల్లలందరినీ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్న "అమ్మ మాట అంగన్వాడి బాట"కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ 3వ అంగన్వాడి కేంద్ర పరిధిలో చిన్న పిల్లలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలు 6 నెలల నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు దగ్గర్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో నమోదు కావాలని, ప్రభుత్వం వీరి కోసం ప్రతిష్టాత్మమైన పథకాలు అమలు చేస్తుందని, ప్రత్యేకించి చిన్నపిల్లలు బాలింతలకు పౌష్టికాహార పంపిణీ చిన్న పిల్లలకు పాఠశాల పూర్వ విద్యలో భాగంగా నేర్చుకోవాల్సిన అంశాలు తరగతి గదిలో నేరుగా విద్యనందించే విధానం కాకుండా తొలిమెట్టు ఎలా ఉండాలన్న దానిపై ఏం బోధించాలనే దానిపై అంగన్వాడీ కేంద్రంలో ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్యక్రమాలను రూపొందించాలని వీటిని అంగన్వాడి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల తప్పనిసరిగా 5 ఏళ్లలోపు పిల్లలను స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి సిడిపిఓ హరిత స్థానిక ప్రజాప్రతినిధులు సుభాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావ నిధి అందజేద్దాం!

# క్యూబాకు అండగా నిలబడదాం!!

*జూన్ 10 ప్రభాతవార్త నల్గొండ టౌన్*



క్యూబా ఒక కోటి 11 లక్షల జనాభా గల చిన్న దేశం అగ్రరాజ్యం అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు వల్ల 65 ఏళ్ల నుండి నలిగిపోతున్న తలెత్తుకుని నిలబడుతుంది. క్యూబా సంఘీభావ నిధి సేకరణకు సహకరిద్దాం ఆ చిన్న దేశానికి అండగా నిలబడదామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ, కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి కోసం నల్గొండ పట్టణంలో పలుచోట్ల విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలు క్యూబా ఆర్థిక వ్యవస్థను, ప్రజల జీవన ప్రమాణాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. అమెరికా ఏకపక్ష ఆంక్షలు అనైతికమైనవని అవమానవీయమైనవి మాత్రమే కాకుండా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని ప్రపంచవ్యాప్తంగా ఖండనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. 1960 లలో క్యూబా సోషలిస్టు విప్లవం తర్వాత అమెరికా అక్కస్సుతో క్యూబాపై ఆర్థిక ఆంక్షలు విధించిందని దీనిని క్యూబన్లు "ఎల్ బ్లోకీయో"(దిగ్బంధం) అని పిలుస్తారు. ఈ ఆంక్షలు వివిధ దేశాలతో వాణిజ్యం, పెట్టుబడులు ఆర్థిక లావాదేవీలను నిషేధించాయని ఫలితంగా క్యూబా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. ఆహారం ఔషధాలు ఇంధనం వంటి అత్యవసర వస్తువుల కొరత క్యూబా ప్రజల జీవన విధానాన్ని దుర్భరం చేసింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ఈ కాంక్షలు రద్దు చేయాలని ప్రతి సంవత్సరం తీర్మానాలు ఆమోదించినప్పటికీ అమెరికా వాటిని లెక్కచేయకుండా ఆంక్షలు కొనసాగిస్తుందన్నారు. ఈ ఆంక్షలు క్యూబా ఆరోగ్య సంరక్షణ విద్య ఆహార భద్రత వంటి రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఔషధ సరఫరా కొరత వల్ల ఆసుపత్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కోవిడ్ 19 మహమ్మారి సమయంలో కూడా ఈ ఆంక్షలు క్యూబాపై వైద్య సామాగ్రి సేకరణ కష్టతరం చేశాయి. ఆంక్షలు విధించడం అంటే అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా క్యూబా ప్రజలపై అవమానవీయ శిక్షలు విధించడం వంటిది. గతంలో అధ్యక్షుడిగా ఉన్న ఫిడేల్ కాస్ట్రోపై సుమారు 700 సార్లు హత్యాయత్నానికి పాల్పడిందని ఏ చిన్న అవకాశం దొరికిన ఎలాగైనా క్యూబాలో సోషలిస్టు వ్యవస్థను కూల్చివేయాలని అమెరికా గోతికాడి నక్కలా కాసుకుని కూర్చుందన్నారు. ఆర్థిక దిగ్బంధనాన్ని కొనసాగిస్తూ ఇతర దేశాలు ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా వాటిని బెదిరిస్తుందని క్యూబాను తీవ్రత దేశంగా ప్రకటించడం ఇది అత్యంత దుర్మార్గమని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా క్యూబా ప్రజలు ఈ కష్ట సమయంలో అసాధారణ స్థిరత్వాన్ని ప్రదర్శించారని వారి విప్లవ స్ఫూర్తి సామాజిక సమానత్వం కోసం వారి పోరాటం చూసి ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం వెల్లువెత్తింది అన్నారు. క్యూబా స్వాతంత్ర్య స్ఫూర్తిని గౌరవిస్తూ వారి పోరాటానికి మద్దతు ఇవ్వడం మనందరి బాధ్యత అని అన్నారు. క్యూబా ప్రజల ఆకాంక్షలు వారి స్వాతంత్ర పోరాటం మానవ హక్కుల గౌరవం కోసం వారు చేస్తున్న పోరాటానికి మనం వారితో కలిసి నిలబడాలని, క్యూబాపై అమెరికా ఆంక్షలు అన్యాయమైనమని మనం క్యూబాకు సంఘీభావం తెలియజేస్తూ క్యూబా ప్రజలకు సహాయం చేద్దాం వారి పోరాటంలో భాగస్వామ్యం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అవుట రవీందర్, చిన్నబత్తిని విజయ ప్రకాష్, నోముల యాదయ్య, బచ్చలకూరి గురువయ్య, మన్నె శంకరయ్య, తెలకలపల్లి శ్రీను తదితరులున్నారు.




# మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బొమ్మర బోయిన కేశవు ముదిరాజ్



**నల్గొండ. ప్రభాతవార్త. జూన్ 10** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకటి శ్రీహరి నీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. వాకటి శ్రీహరి ప్రజలకు సేవ చేస్తూ గ్రామ స్థాయి నుంచి నేడు రాష్ట్ర మంత్రి స్థాయి వరకు ఎదిగారని చెప్పారు. బీసీ ముదిరాజ్ బిడ్డ అయిన శ్రీహరి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి రాజకీయాలలో అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. ప్రభుత్వంలో పేదలకు, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని, రాష్ట్ర ప్రజలలో సుస్థిర స్థానం సాధించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు




**దేవరకొండ, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు మంగళవారం ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెల్లింపులు క్రమం తప్పడంతో పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదని వాటి బిల్లులు జారీ చేసి ట్రెజరరీకి పంపిస్తున్న అవన్నీ అక్కడ ఆగిపోతున్నాయని బకాయిలు దాదాపుగా రూ. 4000 కోట్లకు పైన పెండింగ్ లో ఉన్నాయని బకాయిలు పెండింగ్ లో ఉండడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులు, ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బోధన రుసుములు ఉపకార వేతనాలు కోసం ఏటా సరాసరిన 12.50 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరికి ఏటా సుమారు రూ.2450 డిమాండ్ ఉండగా గడచిన విద్యా సంవత్సరానికి ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఫీజు బకాయి చెల్లించాలన్నారు. అది కూడా సక్రమంగా అందకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ వర్గాల విద్యార్థులకు బోధన ఫీజులతో పాటు ఉపకార వేతనాలు ప్రభుత్వం ఇస్తుంది. ఈ డబ్బుతో విద్యార్థులు ఇంటి నుంచి కళాశాలకు వచ్చి వెళ్లేందుకు రవాణా, పుస్తకాలు, ఇతర ఖర్చులు భరించాల్సి ఉంటుందని ఆ నిధులు కూడా వారి బ్యాంకు ఖాతాలలో జమ కాకపోవడంతో చదువుకునే సమయంలో చేతి ఖర్చు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతూ చదువులు సాగిస్తున్నారని, వాటికి సంబంధించిన బకాయిలను నెలల వారిగా విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మానవ వనరుల అభివృద్ధిలో కీలకమైన విద్యారంగా అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యాసంవత్సర ప్రారంభానికి ముందే పాఠశాలలో, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి గతంలో పునరావృత్తమైనటువంటి సమస్యలను పరిష్కారం దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా ఈడ్పుగంటి

**హుజూర్‌నగర్ రూరల్,జూన్10,ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్‌నగర్ నియోజకవర్గము బూరుగడ్డ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి సుబ్బారావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రి జాబితాను విడుదల చేసారు. ఉత్తమ్ అనుచరుడిగా నియోజకవర్గంలో చిరపరిచితుడైన ఈయన తండ్రి మాజీ సర్పంచ్ ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేశారు. బూరుగడ్డ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గా పనిచేశారు. ఆయన హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని



సంఘాల్లో తనదైన ముద్రవేశారు. హుజూర్‌నగర్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈయన కృషి చేశారు. గత ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎలెక్షన్ ఇంచార్జి గా పనిచేశారు. తనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తన విషయంలో రుజువయ్యిందని అన్నారు. తనకు దక్కిన పదవికి తగు న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సుబ్బారావు నియామకం పట్ల పార్టీలోని సహచరులు యరగాని నాగన్నగౌడ్, అరుణకుమార్ దేశముఖ్, నిజాముద్దీన్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంగరి సత్యనారాయణ, చక్కర వీరారెడ్డి, గూడెపు శ్రీనివాస్, మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ఉగ్రదాడి ప్రభుత్వ వైఫల్యమే : తమ్మినేని

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 10, ప్రభాతవార్త :**
కాశ్మీర్ లోని పెహల్గాం ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యమేనని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. హుజూర్ నగర్ పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పహాల్గామ ఉగ్రవాద దాడిని అడ్డుకోలేక పోవడం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యం కారణమని ఆయన తెలిపారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించడం చాలా బాధాకరమని అన్నారు. పహాల్గామ ఉగ్రదాడి జరుగుతుందని కేంద్ర నిఘా సంస్థల ద్వారా ప్రభుత్వానికి ముందే తెలుసని అందుకే నరేంద్ర మోడీ కాశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నార న్నారు. దాడి జరుగుతుందని తెలిసిన పర్యాటకులను అనుమతించి అమా యకుల ప్రాణాలను బలి పెట్టారని విమర్శించారు. ఉగ్ర దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత మాత్రమే ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాద దాడిని రాజకీయంగా తమ కు అనుకూలంగా మలుచుకోవడం కోసం బిజెపి నాయకులు ప్రయత్నించారని విమర్శించారు. అమాయకులను బలిగొన్న ఉగ్రవాదులకు, ప్రధాని మోడీకి పెద్ద తేడా ఏమీ లేదని ఇరువు రు మత ఘర్షణలను సృష్టించే వారే కదా అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పాకిస్తా న్ తో జరిగిన దాడుల్లో జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజే యాలని డిమాండ్ చేశారు. సింధు జలాలను పాకిస్థాన్ కు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం అనేది అంతర్జాతీయ సహకార ఒప్పంద చట్టాలను ఉల్లంఘన కిందికి వస్తుందని తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉంటే మోడీ ప్రభుత్వం నాలుగో స్థా నం లో ఉందని గొప్పలు చెప్పు కోవ డం సిగ్గుచేటు అన్నారు. నియంతృ త్వం విధానాలతో మత ఘర్షణలు సృష్టించడం మానుకోవాల న్నారు. కాల్పుల విరమణ అనేది పాకిస్తాన్ కి భారతదేశానికి సంబంధించింది కానీ అమెరికా అధ్యక్షుడు ప్రకటన చేయ డం ఏమిటని మన దేశ సార్వభౌమా ధికారం ఎవరి చేతుల్లో ఉందని ఆయ న ప్రశ్నించారు. భవిష్యత్తులో దేశ రక్ష ణ ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించా రు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన



జరుగుతుందని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వా నికి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. సిపిఎం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పా లన తీరు మారాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఈ సమా వేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి రావు, నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భూక్యా పాండు నాయ క్, షేక్ యాకూబ్, వట్టెపు సైదు లు, పోసన బోయిన హుస్సేన్, శీలం శ్రీను, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, బాలు నాయక్ తదితర నాయకులు ఉన్నారు

# కళ్యాణ వెంకటేశ్వర స్వామికి విరాళాల వెల్లువ

**గరిడేపల్లి, జూన్ 10, ప్రభాతవార్త :**
మండలంలోని అప్పన్నపేట గ్రామంలో కొలువుదీరిన పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ఆలయ కమిటీ అంత సిద్ధం చేసింది. బుధవారం కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి ఏడాది లాగే అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేశారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా పలువురు దాతలు విలువైన ఆభరణాలను విరాళాలుగా అందజేశారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన బొమ్మ రెడ్డి కరుణాకర్ రెడ్డి, సౌజన్య, వర్షిని రెడ్డి, కుందన కృతి దంపతులు 26వేల విలువగల వెండి పాదాలను స్వామివారికి విరాళంగా అందించారు. గరిడేపల్లికి చెందిన పెండెం మట్టయ్య, పెండ్యం శ్రీనివాస్ గౌడ్





సుజాత, నాగ ఫణి చందర్ కుటుంబం 32వేలతో స్వామివారికి వెండి కిరీటాలను అందజేశారు. అప్పన్నపేట గ్రామానికి చెందిన కుక్కడపు రామ్మూర్తి నాగమణి నరేష్ కుమార్ నవ్య నియంషి సూర్యతేజ కుటుంబం 58 వేల రూపాయలతో స్వామివారికి వెండి వక్షస్థలం అందచేసినట్లు ఆలయ అర్చకులు నరసింహచార్యులు తెలిపారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా ఆలయంలో బుధవారం వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు



నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ గ్రామస్తుల సహకారంతో వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. జూన్ 10. ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు . ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు



నిర్వ హించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభ చార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసిం హమూర్తి,

## నియమ నిబంధనలు పాటించాలి

**నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:**
మధ్యాహ్న భోజన పథక నియమ నిబంధనలు పాటించాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు అన్నారు. స్థానికంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అన్ని పాఠశాలలకు గత సంవత్సరం వంట పాత్రలు అందజేశారు అన్నారు. వారంలో మూడుసార్లు కోడిగుడ్డు అందజేయాలన్నారు. సోమవారం నుండి శనివారం వరకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. ఈ శిక్షణకు కోర్సు డైరెక్టర్ గా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్ గా ఉమామహేశ్వరరావు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మావతి, పుల్లయ్య, నర్సిరెడ్డి, శ్రీను, శారద, అరుణ, గోపయ్య, కవిత, సిఆర్పిలు రామారావు గురుస్వామి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం అందించాలి

**...కోదాడ, జూన్ 10, ప్రభాతవార్త:**



శుచి శుభ్రత తో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా విద్యార్థులకు అందించాలని, పాఠశాల ఆవరణలో టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని మండల విద్యాధికారి సరైన పేర్కొన్నారు. మంగళవారం బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ కు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే మధ్యాహ్న భోజన నిర్వహణ తీరుతన్నులను పరిసరాల పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తాగునీటి నిర్వహణ మొదలగు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు తోడ్పడాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉసుకుల రామారావు, జి రాజు, డి వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్ ఆజి ముద్దీన్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల వంట నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లు సిఆర్పిలు సీతారాం, సురేష్, శ్రీను, శ్రీను పాల్గొన్నారు.

## తాడువాయి లో స్పెషల్ డ్రైవ్ డ్రై డే

**మునగాల జూన్ 10 ప్రభాతవార్త**



మండల పరిధిలోని తడువాయి లో స్పెషల్ డ్రైవ్ డ్రై డే నిర్వహించారు. గతంలో పరిసరాల ప్రభావం కారణంగా అంటూ వ్యాధులు ప్రమాదం అధికారులు మంగళవారం ముందస్తు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఆధ్వర్యంలో మెడికల్ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంటు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు డాక్టర్లు హెల్త్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు సమావేశమై ఇంటింటికి తిరిగి పరిశుభ్రత ,స్వచ్ఛత ఈ సేవ చేపట్టారు. .డ్రై డే లో భాగంగా ఇంట్లో ఉన్న ఖాళీ కుండలు కొబ్బరి చిప్పలు రేకు డబ్బాలు టైర్లు చెత్తాచెదారము తొలగించారు. విష జ్వరాలపై మెడికల్ డిపార్ట్మెంట్ వారు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్ , పల్లె దావకాన డాక్టర్ వైష్ణవి, సూపర్వైజర్ జయమ్మ ,హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, లింగయ్య ఏ ఎన్ ఎం సుచరిత ఎంపీఓ నరేష్ కార్యదర్శులు రామ్ నాయక్ సంతోష్ , సైదులు , జ్యోతి ,చంద్రశేఖర్ ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయ పర్యవేక్షణ ఉండాలి

**మునగాల జూన్ 10 ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయ పర్యవేక్షణ ఉండాలని ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్ లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలో ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు సూచి శుభ్రతతో రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. విధుల్లో నిరక్ష ్యం వహించకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రవికుమార్, రామ్మూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు రాజేంద్రప్రసాద్, కోటేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలి

మిర్యాలగూడ. జూన్ 10 ప్రభాతవార్త



మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి జీవన ప్రమాణాల మెరుగు కొరకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల స్వావలంబనకు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పదాధికారుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు అక్షరాస్యత పెంచడంతోపాటు, ప్రభుత్వం బ్యాంకులు అందిస్తున్న ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకున్నందుకు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సభ్యుల భాగస్వామ్యంతో జట్టు సమిష్టి నిర్ణయాలతో రుణాల వినియోగం, చెల్లింపులపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాల వారి నెలవారి మీటింగ్ లతోపాటు, గ్రామ సంఘం ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సమావేశాలు ఏర్పాటు చేసి సమిష్టి నిర్ణయాల మేర కే ఏకాభిప్రాయంతో నడుచుకోవాలన్నారు. సక్రమమైన బుక్ కీపింగ్ తో పాటు జవాబు దారితో పారదర్శకంగా నాయకత్వం పనిచేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల నిర్వహణ, విధులు, బాధ్యతలపై శిక్షకులు అందించే సమగ్ర సమాచారాన్ని అవగతం చేసుకొని అమలుపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య ఆఫీస్ బేరర్లు, పలు గ్రామ సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు, ఏపి ఎం లు జి కృష్ణమూర్తి, డి ఝాన్సీ సీసీలు ఎస్. హైమావతి,వి నీలా, జి నాగేంద్రమ్మ, పి.రాణి, శైలజ తదితరులున్నారు.

# చిన్నారుల మేధో వికాసాభి వృద్ధికి దోహదపడాలి

మిర్యాలగూడ. జూన్ 10 ప్రభాతవార్త:



చిన్నారుల మేధో మానసిక వికాసం అభివృద్ధి చెందే 05 సంవత్సరాల వయసు లో వారిపై ఎలాంటి మానసిక ఒత్తిడి పడకుండా అవసరమైన పౌష్టికాహారాన్ని అందించి ఆటపాటలతో విద్యా బోధన చేసి మానసిక మేధో వికాసానికి తోడ్పడాలని మాజీ కౌన్సిలర్, కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. సమగ్ర శిశు మహిళా అభివృద్ధి సంస్థ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహించే "అమ్మ మాట అంగన్వాడి బాట " అనే కార్యక్రమాన్ని స్థానిక ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సిడిపిఓ ఆర్. మమత ఆదేశాల నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని చిన్నారులందరు చేసుకునేలా రూపొందించిన కార్యక్రమంలో ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 03 వయసున్న వారిని అంగన్వాడీ కేంద్రాలలో చేరే లా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం చిన్నారులకు పోషక విలువలతో కూడిన బలవర్ధక మై న ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలునాయక్, స్వయం సహాయక సభ్యులు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్లు బొందు పార్వతి, రామానుజమ్మ, అంగన్వాడి సహాయకులు, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

## ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

మిర్యాలగూడ. జూన్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం అని తెలంగాణ విద్య,వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ లో ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థి జీవితానికి ఓ మలుపు అని, అట్లాంటి విద్యను ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపారీకరణ చేసినట్లు ఆరోపించారు. దీంతో మధ్య పేద తరగతి విద్యార్థులు చదువుకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అందుబాటులో ఉన్న కోర్సుల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్లో మా కళాశాలలో చేరే విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్షిప్ సౌకర్యంతో పాటు అనుభవజ్ఞుడైన అధ్యాపకులచే ఒత్తిడి లేని విద్యను డిజిటల్ క్లాసెస్ లో అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఎంపీసీ బైపీసీసీలలో ఇంగ్లీష్,తెలుగు మీడియంలో బోధన కొనసాగుతుందని ఒకేషనల్ గ్రూపులుగా విద్యార్థులకు ఎం పి హెచ్ డబ్ల్యు, కంప్యూటర్ సైన్స్ ఎమ్మెల్టీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. పేద మధ్యతరగతి విద్యార్దులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు

# దాడి చేయడం సరైంది కాదు

మిర్యాలగూడ. జూన్ 10 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్ట్ కొమినేని శ్రీనివాస్ రావు అరెస్టుతో పాటు ఆంధ్రప్రదేశ్లో సాక్షి కార్యాలయం పై దాడికి నిరసన గా మంగళవారం మిర్యాలగూడలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కక్షపూరిత విధానాలను అవలంబిస్తూ సాక్షి జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు సాక్షి కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పత్రిక మీడియా స్వేచ్ఛను హరిస్తూ జర్నలిస్టుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయ కుట్రలో భాగంగానే కొమ్మినేని నీ అరెస్టు చేయడం జరిగిందన్నారు సాక్షి కార్యాలయం పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. మరో సారీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు ఖాజా హామీదుద్దీన్. మహ్మద్ అస్లాం. అయ్యుబ్. జంగా లక్ష్మన్ యాదవ్. సునీల్. రామకృష్ణ. హరీష్. వస్కుల రవి. నల్లాగ తుల నాగ భూషణం. శివకృష్ణ. ఖాజా నాజీముద్దీన్. కాతోజు నాగాచారి. రాచకొండ రమేష్. కందుల రాం ప్రసాద్. బాలాజీ రావు. ఎం సీపీఐ యు రాష్ట్ర నేత వస్కుల మట్టయ్య.. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...



## అమ్మ మాట అంగన్వాడి బాట

వేములపల్లి, జూన్ 10ప్రభాత వార్తవేములపల్లి వ



అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ, మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరముల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా గృహ సందర్శనాలు చేసి పిల్లలను అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని తల్లులకు టీచర్లకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పించి ఎల్కేజీ, యూకేజీ పాఠాలను పిల్లలకు నేర్పించి పౌష్టికాహారము పిల్లలకు గర్భిణీ బాలింతలకు ఇస్తారని తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడీ టీచర్స్ శారద, వెంకటరమణ ,విజయమ్మ, ఆయాలు సక్కుబాయి, అనిత, తల్లులు తండ్రులు ,పిల్లలు పాల్గొన్నారు.

## రైతులు ఏరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి

వేములపల్లి ,జూన్ 10ప్రభాత వార్త

పిఎసిఎస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములపల్లి నందు 19తారీకు వరకు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, యూరియ, జిప్సం, జీలుగు, జనుము, విత్తనాలను రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకాలను తీసుకొని వచ్చి విత్తనాలను తీసుకోవాల్సిందిగా పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ పరిసర ప్రాంత రైతులకు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి



త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రస్తుత వేసవి సెలవులు ముగిసి 2025 2026 విద్యా సంవత్సరం ఈ నెల 12నుం డి ప్రారంభమవుతున్నందున మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ ను ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు సమర్థ నిర్వహణకు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మధ్యాహ్న భోజన పథక నిర్వహణ ఏజెన్సీలు, పారిశుధ్య పని వాళ్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పాఠశాల పునః ప్రారంభం రోజున ప్రతి పాఠశాలలోనే మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులు తమ వంట సామానులను, వంట గదులను బియ్యం ను శుభ్రం చేసుకుని పరిశుభ్రమైన వాతావరణంలో వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ప్రభుత్వ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండి విద్యార్థులకు వడ్డించాలన్నారు. ప్రతి పాఠశాల ఆవరణనను పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, కందుకూరి బాబు హనుమాన్ నాయక్, వరమ్మ, ఉమ్మడి వెంకటరెడ్డి, కొండయ్య, నాయక్ రమణమ్మ జ్ఞానేశ్వర్ వా సు, లతా రిసోర్స్ పర్సన్ మదన్మోహన్ తదితరులున్నారు.

# వర్షాకాలంలో మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలి



*హుజూర్‌నగర్ రూరల్, జూన్10, ప్రభాతవార్త:*

రానున్న వర్షాకాలంలో మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కోరారు. మలేరియా మాసోత్స వముల సందర్భంగా మంగళవారం లింగగిరి లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మలేరియా ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధి బారినపడ్డ వారిని కుట్టి ఆరోగ్యంగా ఉన్న వారిని కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన వారిలో తీవ్రమైన చలిజ్వరం తలనొప్పి కడుపులో తిప్పడం, వాంతులు లక్షణాలతో జ్వరంవస్తుందని చెప్పారు. మెదడుకు చేరి ప్రాణాపాయం సంభవించుచున్నారు. ప్రజలకు డ్రై డే గురించి వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు, తొట్లలో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలని, ప్రజలు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగ పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. దోమతెరలు వాడటం, శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం, ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ పద్మ, పి హెచ్ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

ఎ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్యవైశ్య జిల్లా కమిటి 2025-27 సంబంధించి జిల్లా కమిటి ఎన్నిక పూర్తి స్థాయిలో కూర్పు చేయడం పూర్తయిందని తెలిపారు. పట్టణం నుంచి 35 మంది జిల్లా కమిటీలోకి పలువురిని వివిధ హోదాలలో నియమించినట్లు తెలిపారు. ఇలా నూతనంగా నియమించబడిన ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శులు, కార ్యవర్గ సభ ్యలకు ఈరోజు నియామకపత్రాలు అందజేసినట్లు తెలిపారు. కొత్తగా నియమించబడిన బాధ్యులు ఈనెల 15న కోదాడలో నిర్వహించే ఆర్యవైశ్య మహాసభలో ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమె ్మల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డితోపాటు రాష్ట్ర ఆర ్యవైశ్య మహాసభ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, ప్రముఖులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మండల అధ్యక్షులు బచ్చు రామారావు, పట్టణ అధ్యక్షులు ఓరుగంటి నర్సిం హారావు, కార్యదర్శి పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు, బండారు రాజా, ఓరుగంటి నాగేశ్వరరావు, పేరూరి అశోక్, ఈగ కోటేశ్వరరావు, గెల్లి విదా ్యసాగర్, దోసపాటి నర్సిం హమూర్తి, కరాలపాటి పాపారావు, వీరవెల్లి వెంకటేశ్వర్లు, పొలిశెట్టి వెంక టేశ్వర్లు, ఉప్పల రాంనరేష్, ఆత్కూరి ఆంజనేయులు, చిట్టి ప్రోలు నాగేశ్వరరావు, మట్ట పల్లి శ్రీమన్నారాయణ, నీరుగొండ్ల నర్సిం హారావు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం 21వ వార్డు అధ్యక్షునిగా కర్నె

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 21వ వార్డు జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షునిగా వార్డుకు చెందిన కర్నె కృష్ణను నియమిస్తూ బిసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రాజ్యాధికారంతో ప్రతి ఒక ్కరు సం ఘటితమై పోరాడి సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు చేపూరి న ర్సిం హాచారి, నాయకులు కడియం అశోక్, కొత్తూరు బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, రావినూతల ఇందిరమ్మ, ఎస్‌కె. హనీఫ్, వట్టికూటి శ్రీనివాస్, కీతా సు ధాకర్, గంజి శివ, ఉప్పతల లక్ష్మణ్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, జకు ్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడు కి ప్రత్యేక పూజలు

*హుజూర్‌నగర్ రూరల్, జూన్10, ప్రభాతవార్త:*

బూరుగడ్డ శ్రీ శాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృతఅభిషేకం, నాగవల్లీ దళాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, ధర్మకర్తలు గంధం అంజయ్య, జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యుడు తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవో ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, సురభి సైదులు, సైదేశ్వరావు, రామకృష్ణ, ప్రదీప్, లక్ష్మణ్ నాయక్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, నరేష, అనసూర్యమ్మ, అరుణమ్మ, యలమంచమ్మ, సక్కుబయమ్మ, ప్రవల్లిక, సైదమ్మ, రాధిక, ప్రేమలత, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో ఉచితంగా కార్పోరేట్ విద్య



*ఎనేరేడుచర్లజూన్ 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన కార్పోరేట్ విద్య లభిస్తున్నందునతమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ కోరారు. మంగళవారం మండలంలోని మేడారం, గరిడేపల్లి , గడ్డిపల్లి, పొనుగోడు, జాన్ పహాడ్ గ్రామాలలో అధ్యాపకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పైసా ఖర్చు లేకుండా ఉచితంగా విద్యను అందిస్తుంద న్నారు. ప్రైవేటు కళాశాల్లో చేర్పించి అధిక ఫీజులు చెల్లించి అప్పులు పాలు కావొద్దని సూచించారు. ఈకార్యక్రమంలో మద్దిమడుగు సైదులు, శ్రీనివాస్, గణేష్, ప్రణతి, అంజయ్య. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే శత శాతం ఉత్తీర్ణత

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*

ఉత్తమ బోధనతో శత శాతం ఉత్తీర్ణత ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తు దశాబ్దాలుగా సబ్బండ వర్గాల విద్యార్థులను హక్కున చేర్చుకున్న చదువులతల్లి ఒడిమనఊరిబడి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనబడి పిలుస్తోంది రా కదలిరా అంటూ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పట్టణ ఆవాస ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. బడిబాట సందర్భంగా తల్లిదండ్రులకు చైతన్య కల్పిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు ఆర్ శౌరి కే వెంకటేశ్వరరావు ఏ అన్నపూర్ణ ఎన్ నరసింహారావు ఎం నాగమణి కె వెంకటరెడ్డి ఎస్ డి అష్రోన్ ఎన్ వెంకటేశ్వర్లు ఎం భానుమతి వై జానయ్య బికోజి ఏం బాలు టి రామ్మూర్తి కే శ్రీనివాసరావు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు ప్రైవేట్ టీచర్లకు ఇవ్వాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ టీచర్లు, అధ్యాపకులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జె.నర్సింహారావు అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ప్రైవేట్ టీచర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లందరికీ హెల్త్ కార్డులు, ఆరోగ్య భద్రత, బీమా వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇందిరమ్మ ఇండ్లలో ప్రైవేట్ టీచర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ టీచర్లకు విద్యా సంస్థలలో కనీస పనికి తగిన వేతనం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బత్తిని శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, ప్రియాంక, తేజస్వి, సబినా పాల్గొన్నారు.




## 12 న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

*హుజూర్ నగర్ టౌన్, జూన్10, ప్రభాత వార్త*

హుజుర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు నాటు సారా, బెల్లం పట్టిక తరలింపు వంటి కేసుల లో సీజ్ చేసిన 45 వాహనాల కు జూన్ 12 గురువా రం రోజు ఉదయం 10 గంటలకు హుజుర్ నగర్ పట్టణ ఎక్సై జ్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎక్సై జ్ అధికారి ఆర్. లక్ష ్మ నాయక్ ఆద్వర్యం లో వేలం నిర్వ హించడం జరుగుతుందని ఎక్సై జ్ సీఐ జిన్నే. నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ వాహనాల వేలం లో పాల్గొనేవారు అదే రోజు ఉదయం 9 గంటల కు ఎక్సై జ్ స్టేషన్ లో ముంద స్తు దరావత్ రుసుము చెల్లించి పాల్గొ నాలని తెలిపారు.

## కుక్కల బెడదను నివారించాలని కమీషనర్ కు వినతి

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*



నే రేం డ ు చ ర్ల మున్సిపాలిటీలో కుక్కల బెడదను నివారించి ప్రజలను కాపాడాలని కోరుతూ మంగళవారం బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్న కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కలు కరిస్తే సరైన మందులు అందుబాటులో లేవని, అన్నీ రకాల మందులు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని వినతి పత్రంకోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంకలమద్ధి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు కాంపల్లి నారాయణ రెడ్డి, సభ్యులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ కమిటీ హాల్ స్థలం ఆక్రమించవద్దు



*నేరేడుచర్ల, జూన్ 10 ప్రభాతవార్త*

మండలం ఫత్తెపురం గ్రామ శివారులోని అంబేద్కర్ కమిటీ హాల్ కు కేటాయించిన స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ స్థలంను ఆక్రమిస్తే సహించేది లేదని ఆగ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మంగళవారం నూతన బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం కోసం గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మచ్చ గురుమూర్తి, మచ్చ పెద్దశ్రీను, నగేష్, మారయ్య, సతీష్, వెంకటేష్, ఉపేందర్, కరుణాకర్, అంజయ్, సుధాకర్, సైదులు తదితరులు ఉన్నారు.

## భూ భారతి రైతు సదస్సు లో 24 ధరఖాస్తులు

*హుజూర్‌నగర్ రూరల్, జూన్10, ప్రభాతవార్త:*

మండలంలోని మాచవరం లో మంగళవారం భూభారతి రైతుసదస్సు నిర్వహించారు . గ్రామంలోని రైతుల నుండి పలు భూసమస్యలపై 24 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ భూభారతి తో రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్ముఖ్, ఆర్ఐ షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి నేతల ఫొటోలకు పాలాభిషేకం

*రాజాపేట జూన్ 10 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతల ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కేబినెట్ లో సామాజిక న్యాయం గాను రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక కొత్తకురుమ యశ్వంత్, ఆలేరు అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగ కిరణ్ ల పిలుపుమేరకు రాజాపేట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్ నేత ఆధ్వర్యంలో మల్లికార్జున కి,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, లాలి, అశోక్, బాలాజీ, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్మాణంలో స్కావెంజర్ల పాత్ర కీలకం

*రాజాపేట, జూన్ 10 ప్రభాతవార్త*

లక్ష సాధన దిశగా, ఆరోగ్యవంతమైన పాఠశాలల నిర్మాణానికి స్కావెంజెర్ల పాత్ర కీలకమని రాజపేట మండల విద్యాధికారి చంద రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో రాజపేట మండలం స్కావెంజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా చందా రమేష్ విచ్చేసి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఆరోగ్యం పైనే ఉందని అన్నారు. భావి భారత నిర్మాతలుగా నేటి బాలలే రేపటి సమాజం అన్నారు. భావిభారత నిర్మాణం భవిష్యత్తు నిర్మానం లో కీలకపాత్ర స్కావెంజర్లదే నని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ నిర్మాణం తరగతి గదిలో నిర్మిత మవుతుందని అన్నారు. వృత్తి ని యజ్ఞం లాగా భావించి వృత్తిని విభద్దతతో చేయాలన్నారు. గాంధీజీ కలలు కన్నా ఆదర్శవంతమైన సమాజాన్ని బాలలకు అందించాలని విద్యార్థుల జీవితాలలో భావిభారతాన్ని నిర్మించాలన్నారు. పాఠశాలలు పవిత్ర స్థలాలని పూజగదిలాగా చూడాల్సిన బాధ్యత స్కావేంజర్ల పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడారు. స్కావెంజర్లు విద్యార్థులకు కొత్త జీవితాన్ని అందించాలన్నారు. రిసోర్స్ పర్సన్ గా నమిలె భరత్ కుమార్ గౌడ్ శిక్షణ నిర్వహించారు. చెత్తకుండీ, టాయిలెట్, పీపురు కట్ట, లపై పాడిన పాటలు విని శిక్షణార్థులు ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగార్జున స్వప్న, రాధిక, తదితరులు పాల్గొనగా సామూహికంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ నామ భజన

*రాజాపేట, జూన్ 10 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞ భజన కార్యక్రమం జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. హరే రామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతూ నెలవుగా మారింది. నంగునూరు రాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం ఆలయ అర్చకులు మఠం రామేశ్వర్ దాస్ మహంత్, బిర్రు శ్రీను, ఆడెపు శేఖర్, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధించాలి



*రాజాపేట, జూన్ 10 ప్రభాతవార్త*

కేంద్ర మోదీ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజాపేటలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లో భాగంగా 11ఏళ్ల మోదీ ప్రభుత్వంసంకల్పంతో సాకారం కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ 11ఏళ్ల బీజేపీ సుపరిపాలన కేంద్రప్రభుత్వ పథకాలను, ఆపరేషన్ సింధూర్, ఉచిత బియ్యం, ఉచిత ఇండ్లు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల్లో బీజేపీ గెలుపుకై పాటుపడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, పుట్ట వీరయ్య, దాచేపల్లి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి, సాధనబోయిన శంకర్, సంగెం వేణు, బొంగోని నర్సింహులు, రాజం నగేష్, బోనాల కరుణాకర్, పిట్టల పోచయ్య, వెంకటేష్ గౌడ్, ఎర్రగోకుల వినోద్, కొన్నే విజయ్, ముత్యం రాజు, పెంటపర్తి నరేందర్, చెప్యాల శ్రీశైలం, రంగ నరేశ్, కాకర్ల నవీన్, దొంకేన సంపత్, అమ్మరాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎర్రగోకుల

*రాజాపేట జూన్ 10 ప్రభాతవార్త*



రాజపేట మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాజపేటకు చెందిన మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ఎర్రగోకుల వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రాజపేటలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఖరారు చేశారు.. తన ఎన్నికకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని వినోద్ అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, ఇతర పార్టీల నాయకులు జర్నలిస్టులు వినోద్ ను అభినందించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

*..ఆలేరు జూన్ 10 ప్రభాతవార్త*

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 161, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను 441, లబ్దిదారులకు, పట్టాలు పంపిణీ చేశారు. లబ్దిదారులకు ప్రతి ఏటా ఇండ్లు పంపిణీ చేస్తామని ఇంకా చాలా మంది అర్హులు ఉన్నారని వారికి కూడా విడతల వారీగా అందరికి ఇస్తామని అన్నారు. . ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వాళ్ళు చేసిన తప్పుల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, నీలం పద్మ, ఎం ఏ ఏజాజ్, కొండ్రాజు వెంకటేశ్వర రాజు, సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, మండల నాయకులు బుగ్గ నవీన్, గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, మాజీ సర్పంచ్, సీత శ్రీహరి, బోడ నరేష్, సిరిగిరి సారయ్య, కారే రమేష్, సైదాపురం శాంతమ్మ, పంచాయితీ కార్యదర్శి కనుకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలోనే కొనసాగుతా : తిరుమలేష్

*రాజాపేట, జూన్ 10 ప్రభాతవార్త*



రాజపేట పట్టణ మండల అభివృద్ధి సంక్షేమం కోసం 25 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ వస్తున్నానని జీవితాంతం ప్రజాసేవలోనే కొనసాగుతానని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. మంగళవారం సట్టు తిరుమలేష్ కు బిఆర్ఎస్ పార్టీ పక్షాన రాజపేట మండల నాయకులు, రాష్ట్ర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి పిఠాయి పంపిణీ చేశారు. శాలువాలో పూలమాలలు చేనేత వస్త్రాలు పుష్పగుచ్చాలు ప్రత్యేక బహుమతులతో తిరుమలేష్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర గౌడ్, గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజపేట పట్టణ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, దొంకెన మహేందర్ గౌడ్, రామిండ్ల నరేందర్, నర్సిరెడ్డి, ఏమ్మా భాస్కర్, గంధమల్ల సురేష్, రాగూర్ భగత్ సింగ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మొలుగు సోమలింగం, జానకి రాములు, కూతురు లింగం, గజ్జల రాజు, గుర్రం బాబు, చెరుకు కనకయ్య, గుంటి రాజయ్య, వెంకటేశం, సందుల వెంకటేశం, ఎర్రగోకుల చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్, గొలన రవి, రాణి, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్ కృతజ్ఞతలు చెప్పారు.

# యాదగిరి గుట్ట వార్త

## పాఠశాలల తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలి.



*తుర్కపల్లి, జూన్ 10 ప్రభాత వార్త*

పాఠశాలల తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ మాలతి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల స్థాయిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల స్కావెంజర్లకు శిక్షణ శిబిరానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో పరిసరాలను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలకు నీళ్ల పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్పీగా శ్రీశైలం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, సవిత, వీరస్వామి, చందర్, భాస్కర్, జహంగీర్, పాల్గొన్నారు

## విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలి



*తుర్కపల్లి, జూన్ 10 ప్రభాత వార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుర్కపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దత్తాయపల్లి కాంప్లెక్స్ పరిధిలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రధానోపాధ్యాయులు స్వరూపారాణి, మంజూష రాణి, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది భాస్కర్, వీరస్వామి, పాల్గొన్నారు

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



*తుర్కపల్లి, జూన్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, మల్కాపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు

## వత్తిడి తగ్గించనున్న యోగా

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహిస్తున్న యోగశిక్షణా తరగతులకు మంగళవారం జిల్లా ఎస్పీ నరసింహ హాజరై సిబ్బందితో కలిసి యోగ చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, మానసికంగా స్థిరంగా ఉంటారని బలంగా ఉంటారని అని అన్నారు. నిత్యం విధుల నిర్వహణతో ఉంటున్న సిబ్బంది యోగ చేయడం వల్ల వత్తిడి తగ్గి మంచి ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడానికి యోగా ఉపయోగపడుతుంది అన్నారు. మనసు నిశ్చలంగా ఉంటే పనిపై ద్యాస, సంకల్పం ఉంటుంది అన్నారు. శాంతి యుత సమాజ నిర్మాణంలో పోలీసులు నిత్యం కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు విశ్రాంతి సమయంలో



సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారం రోజుల పాటు యోగా శిక్షణ ఇచ్చిన యోగా గురువు పాపిరెడ్డి ని ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, ఆర్ఎస్ఐ మహేష్, సురేష్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

## ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు నాగు నాయక్ కు ఘనంగా సన్మానం

సూర్యాపేట టౌన్, జూన్ 10, ప్రభాతవార్త:

పట్టణంలోనిఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గుగులోతు నాగు నాయక్ ను మంగళవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధారావత్ వీరన్న నాయక్ లు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎస్ నాయకులు,





బంజారా ఉద్యోగ సంఘం నాయకులు పాతులోతు ధారాసింగ్ నాయక్, వివి నాయక్, అజయ్ నాయక్, మగ్గియ నాయక్, హుసేన్ నాయక్, సోమ్లా నాయక్, పూర్య నాయక్, అమ్ము నాయక్, లాలు నాయక్, బాలు నాయక్, మహేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అమ్మమాట- అంగన్‌వాడీ బాట

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో వెంకటరామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాలలో మంగళవారం అమ్మమాట -అంగన్‌వాడీ బాట కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. పురవీధుల్లో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 3 సంవత్సరాలు నిండిన చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పిం



చాలని ప్రతి ఇంటిలో కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న అనేక రకములైన ఉచిత పోషకాహారములను, ఉచిత విద్యను, పలు సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు,గ్రామ పంచాయితీల కార్యదర్శులు,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహి ళలు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం గంగానగర్ కాలనీలో ఎస్సీ సబ్‌ప్లాన్ రూ.40 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు పనులు, మురికి కాలువల నిర్మాణపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పంచాయితీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి,ఎంపీవో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,పసుపులేటి మల్లికార్జున్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## దేవాలయం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాదవరం గ్రామంలో మంగళవారం గంగమ్మ తల్లి ఆలయంను విశ్వహిందు పరిషత్ బాధ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వహిందు పరిషత్ జిల్లా కార్యదర్శి మామిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల గంగమ్మ తల్లి ఆలయ ముఖమండపంపై గల శ్రీవెంకటేశ్వరస్వామివారి విగ్రహం తలను ధ్వంసం చేసిన వారిపై, ఆలయ ముఖద్వారంపై యాదవరాజు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే దేవాలయమును శుద్ధిచేసి నూతన విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. తవ్వ అనిల్‌కుమార్,బాల వెంకటేశ్వర్లు,జగతయ్య,క్రాంతికుమార్,సైదిరెడ్డి, నాగరాజు ,న నారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు

### - మండల విద్యాధికారి వెంకటరెడ్డి

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలను, తరగతి గదులను, మరుగుదొడ్లను, పాఠశాల ప్రాంగణంను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మధ్యాహ్న భోజనంవంటల వద్ద విద్యార్థులు తినే చోట చాలా పరిశుభ్రం పాటించాలని అన్నారు. ప్రతిరోజు, ప్రతి నిమిషం పరిశుభ్రతను పాటించినట్లయితే విద్యార్థులంతా ఆరోగ్యంగాఉంటారని అన్నారు. పరిశుభ్రత గురించి, మధ్యాహ్న భోజనం గురించి సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమాలలో పాఠశాలల స్వీపర్లు,స్కావెంజర్లు,మధ్యాహ్న భోజన ఏజెన్సీల సభ్యులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,పాఠశాలల సిబ్బంది,రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని కుడకుడ బస్తీ దావఖానను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఓపి రిజిస్టర్, ఫార్మసి స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు. అక్కడే ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేరామన్నపేట,

జూన్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మేడి శ్రీనివాస్ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నీటిపారుదల కార్యనిర్వాహక రిటైర్డ్ ఇంజనీర్ బొడ్డు సురేందర్ రావు (సాలయ్య) 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## కందిబండలో బడిబాట - కరపత్రాలతో ఇంటింటి ప్రచారం

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త



మండలంలోని కందిబండ గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల సారధ్యంలో బడిబాట కరపత్రాలతో ఇంటింటి ప్రచార కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు. కందిబండ గ్రామంలోగల పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియం, కంప్యూటర్ల ద్వారా డిజిటల్ క్లాసులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ విద్య అందిస్తున్నామని, ఉచితంగా రుచికరమైన నాణ్యవంతమైన మధ్యాహ్న భోజనము, పాఠ్య పుస్తకములు, నోటుపుస్తకములు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని, ప్రభుత్వం, విద్యాశాఖ కల్పిస్తున్న అనేక సదుపాయాలను, సౌకర్యాలనుఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని, తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, గ్రామంలో గల ప్రతి ఇంటిలో కోరారు. ఈ కార్యక్రమాలలో గంప అనిల్‌కుమార్,నాగేశ్వరరావు,రోశిరెడ్డి,కృష్ణకుమారి ,మోహన్‌రెడ్డి,బాలరాజు,ఆదివిరాముడు,ఉపేంద్రయ్య,షేక్ జాఫర్,శాలె సుదాకర్,వీరన్న,శ్రీలక్ష్మితోపాటుగ్రామపెద్దలు,సమభావన సంఘాల మహిళలు, ప్రజలు,స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో పారిశుద్ధ్య పనులు

చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త

భువనగిరి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ల ఆదేశాల మేరకు 45 రోజుల తర్వాత ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న సందర్భంగా మున్సిపాలిటీలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అంగన్వాడి కేంద్రాలలో, మంగళవారం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ కింద పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల లోపల, బయట శుభ్రం చేశారు. పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు అధికారి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెడ్మాస్టర్ లతో కోఆర్డినేషన్ చేసుకొని గ్రామ పంచాయతీ ఎంపీడబ్ల్యు సిబ్బందిచే పాఠశాలలో



శానిటేషన్ పనులు చేశారు. పిచ్చి మొక్కలు తొలగింపు, క్లాస్ రూమ్ లో క్లీనింగ్, ఎలక్ట్రికల్ సంబంధించిన సమస్యలను క్లియర్ చేసే పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఊట్కూరు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మున్సిపల్ కన్వీనర్ గా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నూతన కన్వీనర్ గా పార్టీ సీనియర్ నాయకుడు లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ని పార్టీ సీనియర్ నాయకులు ఎంపిక చేస్తూ మంగళవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మున్సిపాలిటీ కన్వీనర్ గా నియమించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కి, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ



కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఊడుగు మల్లేశం, ముట్కులోజు దయాకరాచారి, సుర్కంటి రాంరెడ్డి, తాడూరి పరమేష్, తొర్పునూరి నరసింహా, కొయ్యడ శేఖర్, ఎంఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త

ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులను విడతల వారీగా మంజూరు చేస్తుందని తెలిపారు. మొదటి విడతగా రూ. 1 లక్ష మంజూరు అవుతుందని, లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. తక్కువ వ్యయంతో, నాణ్యతతో 400-600 చ.అ.లోపు



ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పురోగతిని ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేస్తూ, దశల వారీగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నట్లు చెప్పారు. హౌసింగ్ అధికారులు లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ విజయ్ సింగ్, ఎంపీడీవో సందీప్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, జూన్ 10ప్రభాతవార్త



శ్రీ సత్య దేవాసహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో 10 వ వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గోపూజతో ప్రారంభమయ్యాయి. దేవాలయ మూల విరాట్లకు పంచామృత అభిషేకములు, గణపతి హోమం చేసి ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు. గుర్రం వెంకటేశం విమల దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం తిరందాసు రామలింగం సుశీల కుటుంబ సభ్యులచే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి, బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్, బొబ్బిళ్ళ మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, తాడూరి పరమేష్, తూర్పునూరు నరసింహ, మునుకుంట్ల సత్యనారాయణ, గుజ్జుల రవీందర్ రెడ్డి బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి, కర్నాటి శ్యామ్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## గురువులకు ఆత్మీయ సత్కారం

గుండాల, జూన్ 10 ప్రభాతవార్త:



గత మూడు దశాబ్దాల క్రితం పాఠశాలను వదిలిపెట్టిన పూర్వ విద్యార్థులు ఒక వేదిక పైకి చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరికి మరొకరు ఆ లింగనం చేసుకున్నారు. గుండాల మండలం సీతారాంపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన 1982 83 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మూడు దశాబ్దాల తరవాత ఒక వేదికపై వచ్చి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .ఈ బ్యాచ్ లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు .ప్రధానంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సైతం ఇదే పాఠశాలలో ఇదే బ్యాచ్ నుంచి విద్యాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలలో విద్యాబోధన చేసిన గురువులతో పాటు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించారు.




## పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం), జూన్ 10 ప్రభాతవార్త:



పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెఎస్ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 101 మంది లబ్ధిదారులకు చెక్కులను, 332 మంది ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజురైనా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో పేర్లు లేని వారు ఎవరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఏడాది మండలానికి 400 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, దీనితో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇండ్లను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు రెండు,మూడు నెలలలో పూర్తి చేసుకోవాలని, ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతలుగా 5 లక్షల రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, మండల ప్రత్యేక అధికారి రాజారాం, డిప్యూటీ తహశీల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుతల ప్రమీల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, మండల నాయకులు ముద్దసాని సిద్ధులు గౌడ్, కందడి అనంతరెడ్డి, బత్తిని ఉప్పలయ్య, భాషబోయిన పాపయ్య, తండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు వీర్నపల్లి మండల రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమన్ని మంగళవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని , అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించవచ్చు అని సూచించారు. అ్నతేకాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం, జీవ ఎరవుల పై అవగాహన కల్పించారు. అలాగే పంట మార్పిడి అవశ్యకత పచ్చిరొట్టెల ఎరవు లాభాల గురించి తెలపడం జరిగింది. వాటితో పాటు పామాయిల్ సాగు వలన కలిగే లాభాలను గురించి తెలపడం జరిగింది. పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట భీమా పొందే విధీ విధానాలను రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం యొక్క ఆవశ్యకతను విపులంగా వివరించారు. చేసుకున్నారు. అనంతరం శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామని రైతులచే ప్రతిజ్ఞ చేయించారు

# రసాయనిక ఎరువు ల వినియోగాన్ని తగ్గించండి

త్రిపురారం. ప్రభాతవార్త.



నేల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచేందుకు రసానికి ఎరుగుల వినియోగాన్ని తగ్గించాలని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి. శివప్రసాద్, కే. సంధ్యారాణిలు అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యా లయం వినూత్నంగా చేపట్టిన "రైతుల ముంగిట్లోకే శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా బె జ్జికల్ గ్రామంలో నిర్వహించిన రైతులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ భూసార పరీక్షలకు అనుగుణంగా విత్తనాల ఎంపిక, పంట మార్పిడి విధానంతో అధిక లాభాలు పొందడంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని పరి రక్షి ంచడం, తక్కువ మోతాదులో యూ రియాని వాడి సాగు పెట్టబడును తగ్గించుకోవచ్చన్నారు. సరైన నీటి యాజమాన్య పద్ధతులను పాటించి నీటిని ఆదా చేయడంతో పాటు వాటిని భవిష్యత్తులో వినియోగించుకోవచ్చ న్నారు. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో ఇచ్చిన రసీదులను భద్రపరచుకొని క ష్ట కాలములో నష్టపరిహారానికి వినియోగించుకోవచ్చన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకొని, పంట మార్పిడి ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చన్నారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్. స్వాతి వ్యవసాయ శాస్త్రవేత్తలు అందిస్తున్న పలు సూచనలు సలహాలు పాటించడంతో పాటు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను తప్పక చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గజ్జె ల కోటిరెడ్డి, వెంకట్ రెడ్డి అభ్యుదయ రైతులు రవీంద్ర,

## అంతర్జాతీయ నేత్రదాన దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ జూన్ 10 ప్రభాతవార్త




అంతర్జాతీయ నేత్ర దాన దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ డైమండ్ బేకరీ ప్రాంగణం వద్ద నేత్రదాన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేత్ర దానం గురించి అవగాహన కల్పించారు.మిర్యాలగూడ పట్టణానికి చెందిన చుందూరు పూర్ణచందర్ మృతి చెందడంతో వారి నేత్రాలను. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన జోజి మృతి చెందగా వారి నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైమండ్ నేత్ర నిధి అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ గీత దంపతులు వాసవి క్లబ్ ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ రేపాల వేదశ్రీ, డిస్టిక్ కో ఆర్డినేటర్ పారేపల్లి మాధవి, జెడ్.సి. గట్టు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ జస్టిస్ అడ్వకేట్స్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, కపుల్స్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, వనిత యూత్ వాసవాంబ ప్రెసిడెంట్ సామా హర్షిణి, జస్టిస్ అడ్వకేట్స్ మాజీ ప్రెసిడెంట్ మాశెట్టి దివ్యశ్రీ, వనిత డైమండ్ పి ఎస్ టి లు మా శెట్టి గీత, సుజాత, స్వప్న, మంగతాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ కు వినతి

మిర్యాలగూడ జూన్ 10 ప్రభాతవార్త




మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో హరిజనవాడ దొమ్మరి బజారులో అన్న పూరి జయమ్మ కు ఇందిరమ్మ ఇండ్లు లిస్టులో ఆమె పేరు లేనందున మంగళవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జయమ్మ కు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం చాలా బాధాకరవ ఎన్నారు.గసంవత్సరం వచ్చిన తుఫాన్ లో ఆమె ఉన్న రేకుల కప్పు కూలిపోయిందని, అప్పటి నుండి ఆమె పక్కన కప్పు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుందన్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని నిరుపేద జయమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

రామన్నపేట, జూన్ 10 ప్రభాతవార్త



రామన్నపేట మండలంలోని ఉత్తటూరు గ్రామంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో యాకూబ్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉత్తటూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద 87 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, 400 నుండి 6 చదరపు అడుగుల లోపు ఇండ్లు నిర్మించాలని నిబంధనల మేరకు అధికారులు 62 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు వేసినట్లు ఇందులో 36 ఇండ్లు పేస్ నెట్ వరకు ఆరు ఇండ్లు పైకప్పు వరకు పూర్తయినయ్యాయని తెలిపారు. బేస్మెంట్ వరకు పూర్తయిన 28 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున, పై కప్పు గోడల వరకు పూర్తయిన వారికి రెండు లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లించినట్లు, లబ్ధిదారులకు నిబంధనల మేరకు ఇండ్లు త్వరితగతిన నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

"గుండాల, జూన్ 10 ప్రభాతవార్త

: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారుల దరికి చేరేలా బిజెపి కార్యకర్తలు సైనికుని వలె పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరిఅశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయనబీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ లో భాగంగా 11ఏళ్ల మోదీ ప్రభుత్వంసంకల్పంతో సాకారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండలస్థాయి సమావేశం పాల్గొని ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాదీ హామీ పథకంలో పక్కా సీసీ రోడ్లు ,గ్రామపంచాయతీ ,అంగన్వాడీ భవనాల నిర్మాణాలతో పాటు వలసల నివారణకు అందుబాటులోనే కూలీలకు చేతి నిండా పనులు కల్పిస్తుందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న రుణమాఫీ, రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు . దశాబ్ద కాలంగా మరమ్మతులకు నోచుకోక అతుకుల బొంతగా గతుకుల రోడ్లుగా మారిన బీటి రోడ్లకు తక్షణమే మరమ్మతులు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ..ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకులు ,బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా , గంగాపురం రమేష్ , సోమయ్య , యమగాని బాలయ్య , మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్ , వేంపటి సురేష్ , మండల ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి , శ్రీకాంత్ , మండల కోశాధికారి పరమేశ్వరి , బిజెపి ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్రం పనులు ఈనెల 15లోగా పూర్తి చేయాలి


మిర్యాలగూడ జూన్ 10 ప్రభాతవార్త



భవిత కేంద్రం మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఆదేశించారు. మంగళవారం మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో గల భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. 4 లక్షల 30 వేల రూపాయల నిధులతో భవిత కేంద్రంలో టాయిలెట్స్ ఫ్లోరింగ్, ప్రహరీ గోడ నిర్మాణం, డోర్లు, కిటికీలు, భవిత కేంద్రం పూర్తిగా కరెంటు పని, కలరింగ్, తదితర పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆ పనులను సబ్ కలెక్టర్ పరిశీలించి ఈనెల 15లోగా పూర్తి చేయాలని కోరారు. భవిత కేంద్రం ప్రహరీ గోడ లోపు పూర్తిగా ఎర్రమటితో చదును చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఏఈ జగన్ తదితరున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా కొండేటి నియామకం

మాడుగులపల్లి, జూన్ 10ప్రభాత వార్త




కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, నియమించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుల ఎంపికలో, మండలానికి చెందిన, కొండేటి మల్లయ్య ను ఎంపిక చేయడం తో, మండల కాంగ్రెస్ నాయకులు, అభినందనలు తెలిపారు. పార్టీలో ఎన్నో సంవత్సరాలు గా,పార్టీ కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు నివ్వడం సంతోషకరమని, మరింత ప్రోత్సాహం తో పార్టీ అభివృద్ధి కి పనిచేస్తానని తెలిపారు.

..

## నేడు బి.ఆర్.ఎస్. శ్రేణులు బి.ఆర్.కె.భవన్ కు భారీగా తరలి రావాలి

మిర్యాలగూడ జూన్ 10 ప్రభాతవార్త



కాళేశ్వరం విచారణ కమిషన్ ఎదుట ఈనెల 11న ఉదయం 9 గంటలకు మాజీ సీఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో మిర్యాలగూడ నియో జకవర్గం నుంచి పెద్ద ఎత్తున బి.ఆర్ .ఎస్. నాయకులు, శ్రేణులు హైదరాబాద్ లోని సచివాలయం ఎదురుగా ఉన్న బి. ఆర్.కె.భవన్ (మున్సిపల్ కార్యాలయం) వద్దకు సకాలములో తరలివచ్చి సంఘీభావం తెలపాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే.బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు కోరారు. బిఆర్ఎస్ నాయకులందరూ, శ్రేణులు, గ్రీన్ కండువాలు (పచ్చటవల్స్) వేసుకొని హాజరు కావాలని భాస్కర్ రావు కోరారు.

## మహిళా జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సెర్ప్ నుండి గిరిజాకళ్యాణి ఎన్నికల పరిశీలకులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి , జిల్లా ఐబీ డిపిఎం శ్రీనివాస్ , ఫామ్ డిపిఎం ఆనంద్ , జిల్లా ఐబీ ఏపీఎం పాశికంటి మల్లేశం , నాన్ పామ్ ఏపీఎం రమణ , జాబ్స్ ఏపీఎం కెపి రాజు , సిబిఓ ఆడిటర్లు బాలరాజు , మాధవి గారు, స్త్రీనిధి ఆర్ ఎం రామకృష్ణ ,జిల్లాలోని 17 మండలాల నూతన అధ్యక్షురాళ్ళు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా గుండాల మండల సమైక్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక , కార్యదర్శిగా ఆత్మకూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి , కోశాధికారిగా చౌటుప్పల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కొలుకులపల్లి అలివేలు లు ఎన్నికయ్యారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పకడ్బందీ చేయాలి

భువనగిరి, జూన్ 10 (ప్రభాతవార్త):

యాద్రాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి మండలంలో ఈనెల 12న పర్యటించనున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనకు సంబంధిత అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల అధికారులతో గవర్నర్ పోచంపల్లి కి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు త్వరగాపూర్తి చేయాలని ఆదేశించారురెవెన్యూ , పోలీస్,చేనేత జౌళి శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ,జిల్లా ఉద్యాన శాఖ, డి. ఎం సివిల్ సప్లైస్, జిల్లా వైద్య శాఖ, జిల్లా ఫైర్ ఆఫీసర్, జిల్లా పౌర సంబంధాల శాఖ,జిల్లా అటవీ శాఖ, ఫుడ్ సేఫ్టీ,జిల్లా పౌర సరఫరాల శాఖ, పోలీస్, మున్సిపల్ కమిషనర్ పోచంపల్లి ,తదితర శాఖల ఏర్పాట్ల పై అధికారుల తో కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. హ్యాండ్ లూం ,టెక్స్ టైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాల సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, శానిటేషన్ చేయించాలని, సంబంధిత శాఖల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జూమ్ మీటింగ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడి ప్రభుత్వ వైఫల్యమే

### సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



హుజూర్ నగర్ టౌన్, జూన్ 10, (ప్రభాతవార్త):

కాశ్మీర్ లోని పెహల్గాం ఉగ్రదాడి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యమేనని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు.హుజుర్ నగర్ పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడిని అడ్డుకోలేక పోవడం ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థల వైఫల్యం కారణమని ఆయన తెలిపారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించడం చాలా బాధాకరమని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి జరుగుతుందని కేంద్ర నిఘా సంస్థల ద్వారా ప్రభుత్వానికి ముందే తెలుసని అందుకే నరేంద్ర మోడీ కాశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నార న్నారు. దాడి జరుగుతుందని తెలిసిన పర్యాటకులను అనుమతించి అమా యకుల ప్రాణాలను బలి పెట్టారని విమర్శించారు. ఉగ్ర దాడి జరిగిన నాలుగు రోజుల తర్వాత మాత్రమే ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్రవాద దాడిని రాజకీయంగా తమ కు అనుకూలంగా మలుచుకోవడం కోసం బిజెపి నాయకులు ప్రయత్నించారని విమర్శించారు. అమాయకులను బలిగొన్న ఉగ్రవాదులకు, ప్రధాని మోడీకి పెద్ద తేడా ఏమీ లేదని ఇరువు రు మత ఘర్షణలను సృష్టించే వారే కదా అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పాకిస్తా న్ తో జరిగిన దాడుల్లో జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజే యాలని డిమాండ్ చేశారు. సింధు జలాలను పాకిస్థాన్ కు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం అనేది అంతర్జా తీయ సహకార ఒప్పంద చట్టాలను ఉల్లంఘన కిందికి వస్తుందని తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానంలో ఉంటే మోడీ ప్రభుత్వం నాలుగో స్థా నం లో ఉందని గొప్పలు చెప్పు కోవ డం సిగ్గుచేటు అన్నారు.నియంతృ త్వం విధానాలతో మత ఘర్షణలు సృష్టించడం మానుకోవాల న్నారు. కాల్పుల విరమణ అనేది పాకిస్తాన్ కి భారతదేశానికి సంబంధించింది కానీ అమెరికా అధ్యక్షుడు ప్రకటన చేయ డం ఏమిటని మన దేశ సార్వభౌమా ధికారం ఎవరి చేతుల్లో ఉందని ఆయ న ప్రశ్నించారు. భవిష్యత్తులో దేశ రక్ష ణ ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించా రు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన జరుగుతుందని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వా నికి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. సిపిఎం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పా లన తీరు మారాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఈ సమా వేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి రావు, నాగారపు పాండు, ములకలపల్లి రాములు, కోట గోపి, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, భుక్యా పాండు నాయ క్, షేక్ యాకూబ్, వట్టెపు సైదు లు, పోసన బోయిన హుస్సే న్, శీలం శ్రీను, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, బాలు నాయక్ తదితర నాయకులు ఉన్నారు

## జల జీవన్ మిషన్ ను సమర్థవంతంగా అమలు చేయాలి

### కలెక్టర్లకు సూచనలు చేసిన డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ కార్యదర్శి

### జిల్లాలో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందుతుందని తెలిపిన కలెక్టర్

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నేషనల్ జల జీవన్ మిషన్ అమలుపై ఢిల్లీ నుండి డ్రింకింగ్ వాటర్ !! శానిటేషన్ సెక్రటరీ అశోక్ కే మీనా తెలంగాణ లోని 16 జిల్లాలకి చెందిన కలెక్టర్లు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అధికారులు,మిషన్ భగీరథ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేషనల్ జలజీవన్ మిషన్ ను సమర్థవంతంగా అమలు చేయాలని అశోక్ కే మీనా శానిటేషన్ అమల్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 279 రెవెన్యూ గ్రామాలలో, 475 గ్రామ పంచాయతీలలో పాటు అన్ని హ్యాబిటేషన్స్ సెంటర్లలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని సంక్షేమ శాఖ అధికారులు,విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ అన్ని పాఠశాలలో అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. రెగ్యులర్ గా డ్రింకింగ్ వాటర్ నాణ్యత పరిశీలిస్తున్నామని జిల్లాలో 9 వాటర్ ట్రీట్ ప్లాంట్స్ ఉన్నాయని క్షేత్రస్థాయిలో త్రాగునీటి నాణ్యత పరిశీలించేందుకు ప్రతి గ్రామపంచాయతీలో టెస్టింగ్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. డి డబ్ల్యు ఎస్ ఎం (డ్రింకింగ్ వాటర్ శానిటేషన్ మిషన్ ) పై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో పీఎం గతి శక్తి ద్వారా 5404 కిలోమీటర్లు పైప్ లైన్ మంజూరు చేయటం జరిగిందని ఇప్పటికే 2538 కిలోమీటర్లు పనులు పూర్తయినాయని మిగిలిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.నల్ జల్ మిత్ర (గ్రామ మంచినీటి సహాయకులు) ఇప్పటికే జిల్లాలో 552 మందిని నియమించి వాళ్ళకి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఏ పి డి వివి అప్పారావు, డిపిఒ యాదగిరి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు ఎస్ ఇ నాగేశ్వరరావు, ఈ ఈ లు అరుణాకర్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడీ పల్లి కే జి బీ వీ లో ప్రవేశాలకు ఆహ్వానం

మిర్యాలగూడ. జూన్ 10 (ప్రభాతవార్త

అడవిదేవులపల్లి కే జీ బీ వీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ లో 40 అడ్మిషన్స్ అందుబాటులో ఉన్నట్లు స్పెషల్ అధికారిని నాగ లక్ష్మి మంగళవారం తెలిపారు. అదే విధంగా కళాశాల విద్యార్థుల కు తరగతులు బోధించుటకు తాత్కాలిక పద్ధతిలో గెస్ట్ లెక్చరర్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టు బోధనకు అర్హత కలిగిన అభ్యర్థులు 3 రోజుల లోపు తమ దరఖాస్తులను అందజేయాల్సిం ది గా కోరారు

## ఈవీఎంలను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల

భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త



:జిల్లా కలెక్టరేట్ లో గల ఈవీఎం, వేర్ హౌజ్ ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలిసి మంగళవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వేర్ హౌజ్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సి ఈ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జల కుమారి, డి.టి.సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాల యంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు పూజలు ఘనంగా జరిగాయి. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమములు,పూర్ణాహుతి, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్,సుదర్శనం ప్రసాదాచా ర్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవశివా చార్య,మారేపల్లి పవన్‌కువ ూరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సాంకేతిక లోపంతో నిలిచిన జన్మభూమి ఎక్స్ ప్రెస్ రైలు

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సాంకేతిక లోపం కారణంగా నల్లగొండ రైల్వే స్టేషన్ లో మంగళవారం జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ సుమారు 45 నిమిషాల పాటు నిలిచిపోయింది. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్తున్న జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కు సాంకేతిక లోపం ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు. రైలు ఇంజన్ లో సాంకేతిక లోపం కారణంగా రైలు నిలిచిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో ప్రయాణికులు కొంత మేరకు అసౌకర్యానికి గురయ్యారు. వెంటనే అధికారులు మరో ఇంజన్ తెప్పించి ఏర్పాటు చేసి రైలు గమ్యస్థానానికి చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో రైలు నిలిచిపోవడంతో అధికారులు వెంటనే గుర్తించి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సుకు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలిస్తాం

చింతలపాలెం ( ప్రభాత వార్త) జూన్ 10 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు వచ్చిన ప్రతి ఆర్జీని పరిశీలించి సమస్యను పరిష్కారమయ్యేలా చూస్తామని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని చింత్రియాల రెవిన్యూ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సును తహసీల్దార్ సురేందర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు.. ఈసంధర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు



పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం పై అవగాహణ కల్పిస్తూ, రైతుల భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరిస్తారని , పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయిలో తహశీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, జిల్లా స్థాయిలో కలెక్టర్ రైతుల సమస్యలను పరిష్కరించేలా భూ భారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు భూ రికార్డులను సరి చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా జెట్టి వెంకట్ రెడ్డి వర్ధంతి వేడుకలు



మునగాల జూన్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని బరాకత్ గూడెంలో జెట్టి .వెంకట్ రెడ్డి 24 వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ప్రజాసేవకై తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగారన్నారు. తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఆయన గ్రామంలో సర్పంచ్ గా గెలిచి పలు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. మండలంలో పార్టీ ఎదుగుదలతో పాటు,గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి .నర్సి రెడ్డి ,జెట్టి .రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి ,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కితే ఊరుకోం..

## బీజేపీ మతోన్మాదంపై అలుపెరుగని పోరు ఎస్ వీరయ్య

యాదగిరిగుట్ట జూన్ 10 ప్రభాతవార్త :యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత చరిత్ర ఆవిష్కరణలో తాను బిజెపి స్కూల్లో చదువుకున్నానని టిడిపిలో కళాశాల పూర్తి చేసుకుని కాంగ్రెస్లో ఉద్యోగం చేస్తున్నానని మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గందరగోళ పరిస్థితిని సృష్టిస్తున్నాడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎటు నడిపించాలనుకుంటున్నది సమస్యలను ఏం చేయాలనుకుంటున్నాడో సీఎం సమాధానం చెప్పాలన్నారు. ఇండియా కూటమి కట్టి పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఇలాంటి మాటలు ఆదర్శంగా చెప్పాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు .ఇది బాధ్యత అనిపించుకోదని ఇది కాంగ్రెస్ విధానమా



అని నిలదీశారు. రాజకీయంగా ఇలా మాట్లాడడం ఒక పెద్ద తప్పు అన్నారు .కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుందని నమ్ముతున్నారా అని ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు. గవర్నలను ఉపయోగించుకుని ప్రతిపక్ష రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం వేధింపుల గురి చేస్తూ ముప్పు తిప్పలు పెట్టడం చూడడం లేదా అన్నారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కలిసి బొగ్గు గనులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నూతనంగా కంపెనీలు పెడితే సహకరిస్తామని కానీ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని దెబ్బతీసే కంపెనీలకు అనుమతులు ఇస్తుందన్నారు .పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు .రాష్ట్ర రాజకీయాలను మొత్తం కాళేశ్వరం చుట్టూ తిప్పుతున్నారని ఆరోపణలు ప్రత్యారోపణలు మానుకొని విచారణ చేసి ఆ ప్రాజెక్టులో దోషులను నెగ్గ తేల్చాలని డిమాండ్ చేశారు .యాదాద్రి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. మూసి ప్రక్షాళన చేపట్టాల్సిందే అని ప్రక్షాళన పేరుతో మూసి రియల్ ఎస్టేట్ వారు వ్యాపారం చేస్తే ఊరుకోమన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లు ఏడాదిన్నర పూర్తయిన ఎందుకు అమలు చేయడం లేదన్నారు 6 గ్యారంటీలు తోపాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి గద్వాల్ వెళుతున్న సిపిఎం నాయకులు అక్రమంగా అరెస్టు చేశారని ఖండించారు ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కితే ఊరుకోమని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి జహంగీర్ .రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం ,మాటూరు బాలరాజు ,దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



నడిగూడెం, జూన్ 10, ప్రభాతవార్త:

స్థానికంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న సర్వీస్ పర్సన్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదులను ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ చంద్రారెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి, నందిగామ రామారావు, గురు స్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే



తుర్కపల్లి ,జూన్ 10 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గజిటెడ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామంలో రెండు రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శులతో సర్వే నిర్వహించారు. అనంతరం అట్టి సర్వేను మంగళవారం గెజిటెడ్ అధికారులతో రీ సర్వే నిర్వహించారు. గ్రామంలో ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల తో పాటు అన్ని ఇండ్లకు రీ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భువనగిరి ఎంపీఓ దినకర్ ,గుండాల ఎంపిఓ సలీం, రాజాపేట ఎంపీఓ ఆవుల కిషన్ , వాసాలమర్రి పంచాయతీ ఒగ్గు మధు, కార్యదర్శులు ,ధార మహేందర్, సాయి ,నవీన్, కొండయ్య, వెంకటేష్, సురేష్ ,మణి ప్రసాద్, బాలరాజు, సందీప్ రెడ్డి, రామ్ చందర్, నాగరాజు, రామ్ నాయక్, అరుణ్ కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు

# నూతన నమూనా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు

ఆలేరు జూన్ 10 ప్రభాతవార్త

ఆ్తలేరు పురపాలక సంఘం నుండి సాయి గూడెం గ్రామాన్ని తొలగించినందుకు నూతన నమూనా ఓటర్ లిస్ట్ ప్రకటించిన సందర్భంగా అట్టి ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉన్నాయని మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్ కమీషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు

# ప్రధాన కార్యదర్శిగా జనగాం ఉపేందర్ రెడ్డి

...ఆలేరు జూన్ 10 ప్రభాతవార్త



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన జనగాం ఉపేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ వేణుగోపాలరావు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# వెంచర్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి, జూన్ 10 ప్రభాతవార్త



త్తుర్కపల్లి మండలం మల్కా పూర్ గ్రామ శివారులో యార్క్ వెంచర్ను చేసిన వెంచర్ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధితులు మంగళవారం డిసిపి అక్షన్ష్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత 12 సంవత్సరాల క్రితం యార్క్ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేశామని, అట్టి ప్లాట్లను యార్క్ యజమాన్యం వేరొక వ్యక్తికి అమ్మినట్లు అతను వెంచర్ లోని కడీలను తొలగించి సదును చేశారని, అట్టి వారిపై చర్యలు తీసుకొని తమ ప్లాట్లను తమకు ఇప్పించాలని బాధితులు డీసీపీకి ఫిర్యాదులు చేశారు

# భూభారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

## అదనపు కలెక్టర్ రాంబాబు

అనంతగిరి జూన్ 10 ప్రభాత వార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని త్రిపురవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూసదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 16వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. భూ రికార్డులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ ఐ వెంకట నగేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శుచి శుభ్రతతో మద్యాహ్న భోజనం వడ్డించాలి

**చింతపల్లి,10జూన్.ప్రభాతవార్త:**

ప్రభుత్వబడిపిల్లలకు అందించే మద్యాహ్న భోజనం రుచిగా,శుచి శుభ్రతలతో ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అన్నారు.మంగళవారం పిఎం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ పాఠశాలల్లోని మద్యాహ్నభోజన కార్మికులకు,శానిటేషన్ వర్కర్స్ కు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించారు. డిఆర్పిలు శ్రీరాములు,లక్ష్మి,కృష్ణమ్మ మద్యాహ్నభోజన కార్మికులకు తగు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దేవాలయానికి వెళ్లేటప్పుడు ఎంత శుభ్రంగా వెళతామో పాఠశాలకు వచ్చేటప్పుడుకూడా అంతే శుభ్రతతో రావాలని



ఆదేశించారు.విద్యార్థులకు శుచి శుభ్రతతో భోజనాలు వడ్డించాలని అన్నారు.రక్తహీనత,

డీహైడ్రేషన్ నివారణ కొరకు ప్రభుత్వం రాగిజావను సరఫరా చేస్తుందని విద్యార్థులకు సకాలంలో అందజేయాలని సూచించారు.ఆహార పదార్థాల తయారీలో వాటిని వడ్డించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించి,వంట గది శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.భోజన ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థులు పాటించాల్సిన పరిశుభ్రతల గురించి



వివరించారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం శుభ్రంగా,రుచిగా పౌష్టికాహారంతో కూడినవిదంగా ఉండాలని,పాఠశాలలో అందించే భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలన్నారు.పిల్లలందరికీ సమతుల పోషకాహారం అందేలా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుజాత,మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.



**..యాదగిరిగుట్ట జూన్ 10 ప్రభాతవార్త :**





ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని మంగళవారం ప్రముఖులు దర్శించుకున్నారు ఎంపీ రాజ్య సభ సభ్యులు విజయెంద్రప్రసాద్ . బస్వరాజు సారయ్య ఎమ్మెల్సీ. కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అక్షయ్ ఐపిఎస్ చత్తిస్ ఘడ్ కుటుంబ సమేతముగా స్వామి వారిని దర్శించుకున్నారు..ముందుగా కొండపైకి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు ఆలయ అర్చకులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు అనంతరం గర్భాలయంలో స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు . ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు ..

# మద్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**చింతపల్లి,10జూన్.ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం మద్యాహ్నభోజన కార్మికులకు శిక్షణ కార్యక్రమం ముగిసిన అనంతరం మహిళా కార్మికులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యాహ్న భోజన మహిళా కార్మికులు చాలీచాలని వేతనాలకు కష్టపడి పనిచేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మెస్ బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని,పాఠశాల

పునప్రారంభమవుతున్న నేపథ్యంలో పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా చార్జీలను



పెంచితేనే భోజనం అందించడం సాధ్యమవుతుందన్నారు.విద్యార్థులకు ప్రభుత్వమే నేరుగా కోడిగుడ్లు,సరుకులు సరఫరా చేయాలని,ధరలు పెంచకుండా రెండు కూరలు వండిపెట్టడం సాధ్యం కాదన్నారు.ఈ విద్యాసంవత్సరంనుంచి టెండర్ పద్ధతిన నిత్యావసరాలు సరఫరా చేయాలని,కొత్త మెనూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు.ఎన్నికల సమయంలో వంట కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు నెలకురూ.10వేల వేతనంతోపాటు 4నెలల బకాయి వేతనాలు ఇవ్వాలన్నారు.పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెస్ చార్జీలు రూ.25 ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు అయ్యేలా బిల్లులు చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో సాలమ్మ,సైదమ్మ,వెంకటమ్మ,వెంకటయ్య,రాము లమ్మ, తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చండూరు రూరల్,10జూన్.ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని చామలపల్లి గ్రామానికి చెందిన కల్లెట్ల సుశీలమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ముడిగ ఎర్రన్న యాదవ్ తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించారు.వారి కుటుంబానికి అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామనని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నేర్లకంటి రవి,మేక భాస్కర్‌రెడ్డి,మేక కరుణాకర్‌రెడ్డి, గోపాల్, శంకరయ్య,వెంకన్న,రవి,వెంకటేశం,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బడిబాట

**చింతపల్లి,10జూన్.ప్రభాతవార్త:**

చింతపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాద్యాయులు గ్రామాలలో పుర వీధులగుండా తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని వెంకటేశ్వరనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు మంగళవారం బడిబాట





కార్యక్రమం ఐదవరోజులో భాగంగా పోలేపల్లి రాంనగర్,బోటుమీదితండా గ్రామాల్లో పర్యటించి,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వపాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలకు,ప్రైవేట్ పాఠశాలలకు తేడాలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు..ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల ర్యాంకులు,ఉత్తీర్ణత సాధిస్తున్నారని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయబృందం అన్వర్,సుధీర్‌కుమార్,శివలీల,శ్రీవాణి,సౌజన్య,పోలేపల్లి రాంనగర్ ఉపాద్యాయులు పిచ్చయ్య,సత్యనారాయణ,సుగుణ,తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ పరిశీలించిన సెంట్రల్ టీమ్ సభ్యులు

## నీటిశుద్ధి వివరాలను తెలియజేసిన అధికారులు

**కూసుమంచి, జూన్ 10 (ప్రభాతవార్త) :**

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, పాలేరు, జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్, పంపు హౌస్ లను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ పథకంలో భాగంగా కేంద్రం బృందం ఫైనాన్షియల్ అడ్వైజర్, మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ జాయింట్ సెక్రెటరీ సంజిత్ ఆధ్వర్యంలో కొంతమంది కేంద్ర బృందం మూడురోజుల పాటు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించేందుకు కూసుమంచి మండలంలో పర్యటించారు. కాగా మొదటిగా పాలేరు గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. పాలేరు జలాశయంను, అక్కడ



నుంచి సరఫరా అవుతున్న నీటి లభ్యత వివరాలను ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.

అధికారులు ఇన్ టెక్ వెల్ వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న పంప్ హౌస్ లను కేంద్ర బృందం పరిశీలించారు. పంప్ హైస్ లో నీటి శుద్ధి, వాటర్ సరఫరా, ప్రజలకు అందే తాగునీటి వివరాలను కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ప్రవీణ్‌శర్మ

**చండూరు,10జూన్.ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ అర్చక ఉద్యోగులకు,డిడిఎన్ అర్చకుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అర్చక సంక్షేమనిధినుండి విద్య,వైద్యం,వివాహ గ్రాంట్,ఉపనయన గ్రాంట్ దహన ఖర్చులు గ్రాడ్యుటీ,అంగవికలాంగులైనవారికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం సంతోషకరమని మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ



అన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ మారుతున్న కాలాన్నిబట్టి అర్చకులయొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని ప్రభుత్వం ముందుకు రావడంపట్ల బ్రాహ్మణసంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఆయన వెంట మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణసంఘం కోశాధికారి వేమవరపు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి మాడ పాపయ్యశర్మలు ఉన్నారు.